జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 22 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :299 | పేజీలు : 12 | వెల : 3/-

9440231967 | PRGI No. APTEL/26/A0119,



సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి!



- దేశ ఆలోచనా విధానంలో మార్పుతోనే అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ
- ఐఐటీ ఖరగ్‌పుర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం..
- అంతరిక్ష, సెమీకండక్టర్ రంగాల్లో పురోగతిపై ప్రస్తావన
- పేదరికంపై ఆలోచనా విధానంలో మార్పు



కశ్మీర్ లోయలో ఉగ్రవాదులే లేరు!

- ఆర్టికల్ 370 రద్దుతో వేర్పాటువాదానికి ముగింపు
- పుల్వామా ఎన్‌కౌంటర్‌లో చివరి క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాది హతం
- అరుణాచల్ పోలీసులకు ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ ప్రదానం చేసిన కేంద్ర హోంమంత్రి



ఏ.కొండూరులో పులి కలకలం!

సురక్షితంగా పట్టుకోవాలి.. ప్రజలకు రక్షణ కల్పించాలి
అటవీ శాఖకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు
థర్మల్ డ్రోన్లు, ఏఐ కెమెరాలతో పులి కదలికలపై నిఘా
ఇతర రాష్ట్రాల నిపుణుల సహకారంతో ప్రత్యేక ఆపరేషన్

అమరావతి

ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు పరిసర అటవీ ప్రాంతాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది. పులి కదలికలతో సమీప గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పులిని సురక్షితంగా పట్టుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ - మిగతా3లో

కూటమి నిర్ణయమే అంతిమం

- మేల్కొనకపోతే రాజకీయ భవిష్యత్ కోల్పోతారు!
- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక
- పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు
- స్థానిక ఎన్నికల ఫలితాలపై సమగ్ర సమీక్ష
- పదవుల కోసం అలకలు వద్దు.. కూటమి నిర్ణయమే ఫైనల్



అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు అధికార కూటమిలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నా, పనితీరు మార్చుకోకుండా వ్యవహరిస్తే రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఇప్పటికైనా మేల్కొనాలని సూచించారు. ఎన్నికల ఫలితాలను ప్రతి నియోజకవర్గం వారీగా విశ్లేషిస్తామని, ప్రజల తీర్పును తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. పనితీరు మార్చుకోని వారిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో కూటమి ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించకపోవడంపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు - మిగతా3లో


ఏపీకి రూ.38,362 కోట్ల పెట్టుబడులు!

- 20,398 మందికి ఉపాధి అవకాశాలు..
- పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో చర్చ
- కియాతో రూ.19 వేల కోట్ల పెట్టుబడి
- అచ్యుతాపురంలో గ్లాస్ తయారీ ప్లాంట్
- కియా, అదానీ, సెయింట్-గోబైన్ సహా పలు సంస్థల ప్రతిపాదనలు



100 రోజులైనా ముగియని పార్లమెంట్ సమావేశాలు!

- డీలిమిటేషన్ బిల్లు కోసమే జాప్యం.. మోదీ సర్కారుపై కాంగ్రెస్ విమర్శలు
- మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నాలు: జైరాం రమేశ్ ఆరోపణ
- ప్రస్తుత లోక్‌సభ స్థానాలతోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్



ప్రజల భాగస్వామ్యంతో గోదావరి పుష్కరాలు!

- 10 కోట్ల మంది భక్తుల రాకే లక్ష్యం
- రూ.3,723 కోట్లతో భారీ ఏర్పాట్లు
- 440 ఘాట్ల అభివృద్ధి.. 4 వేల ప్రత్యేక బస్సులు
- 1,560 ప్రత్యేక రైళ్లు.. 135 భాషల్లో ఏఐ చాట్‌బాట్
- పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి:

గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో వైభవంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సుమారు 10 కోట్ల మంది భక్తులు పుష్కరాలకు తరలివస్తారన్న అంచనాతో పకడ్బందీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు, రవాణా, భద్రత, వైద్య సేవలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వ శాఖల తో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళా సంఘాలు, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. మొత్తం 12 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకలకు దేశవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో - మిగతా3లో



అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

- విమానం క్యాబిన్ లోకి ఇరుముడి తీసుకువెళ్లొచ్చు!
- విమానాల్లో ఇరుముడికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి
- వరుసగా మూడో ఏడాది భక్తులకు వెసులుబాటు కల్పించిన కేంద్రం
- క్యాబిన్ బ్యాగేజీగా ఇరుముడి తీసుకెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్
- విమానాశ్రయాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

కరవు సీమలో పరిశ్రమల జోరు



- రాయలసీమలో రిలయన్స్ భారీ పారిశ్రామిక అడుగు!
- 12 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభం..
- ఓర్వకల్లులో ఆసియాలోనే అతిపెద్ద పానీయాల తయారీ కేంద్రం
- 10 ఉత్పత్తి లైన్లతో క్యాంపా కోలా, పండ్ల రసాలు, ప్యాకేజ్డ్ వాటర్ తయారీ
- 1,200 మందికి ప్రత్యక్షంగా ఉపాధి
- దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు కర్నూలు నుంచే సరఫరా




కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!

- బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- మణిపూర్‌లో విషాదం..
- 15 మంది మృతి, 150 మందికిపైగా ఆస్పత్రిలో చికిత్స
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి..
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

గ్రామ అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సేవే ధ్యేయం!

స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోచ విజయ అలియాస్ జయమ్మ.!



ప్రజా జ్యోతి నందికొట్కూరు గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యాలుగా పోచ విజయ (భర్త పోచ చిన్న నాగిరెడ్డి) స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ ప్రజలకు అందు బాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిం చాలనే సంకల్పంతో ఆమె సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు.గతంలో పోచ చిన్న నాగిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ పలు సేవా కార్యక్ర మాల్లో భాగస్వాములయ్యారు. ముఖ్యంగా దాతల సహకారంతో సుమారు రూ.40 లక్షల వ్యయంతో మారెమ్మ, సుంకులమ్మ ఆలయాల నిర్మాణానికి కృషి చేయడం విశేషం. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాల నిర్మాణానికి చొరవ చూపారు. అదేవిధంగా గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు కోసం కృషి చేయడంతో పాటు, వడ్డేమాన్ నుంచి నందికొట్కూరు వరకు రహదారి నిర్మాణం సొంత ఖర్చు లతో ఆయన పూర్తి చేశారు.గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రజల సహకారంతో వాటిని ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతో పోచ విజయ రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్నారు. గతంలో తన భర్త చేపట్టిన అభివృద్ధి ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలనే లక్ష్యంతో ఆమె ఎన్నికల బరిలో నిలుస్తున్నా రు.సర్పంచ్ పదవి అనేది కేవ లం అధికారానికి సంబంధించి నది కాకుండా గ్రామ ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తూ పోచ విజయఅలియాస్ జయ మ్మ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో తాగునీరు, పారిశు ద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ప్రాధాన్యత ఇవ్వాలనే సంక ల్పంతో ఉన్నారు.ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ, గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించా లనే ఆలోచనతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతు న్నారు. గతంలో గ్రామ అభి వృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించి ప్రజలు ఆదరిస్తారనే ఆశాభావంతో ఆమె ఎన్నికల ప్రచారానికి సమాయత్తమవుతు న్నారు.గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణతో సర్పంచ్‌గా అవకాశం లభిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలనే లక్ష్యంతో పోచ విజయ అలియాస్ జయమ్మ ఎన్నికల బరిలోకి అడుగులు వేస్తున్నారు.

ఏకగ్రీవాలతో ఓటు హక్కు కోల్పోతున్న ప్రజలు..
నాలుగు పార్టీల పంపకాలతో ప్రజాస్వామ్యం ఖునీ...



నంద్యాల:నవంబర్=21
ప్రజాజ్యోతి ఏ పార్టీ అధికారంలో ఉన్న పరోక్షంగా ప్రజల ఓటును హరించి వేస్తున్నారు. నాయకులు రాజ్యాంగాన్ని ప్రత్యక్షంగానే నాశనం చేస్తున్నారు... ఓటు హక్కు మీజన్మ హక్కుని తప్పనిసరిగా ఓటు వేయాలని బహిరంగ ప్రదేశాల్లో మరియు సభల్లో ప్రజా ప్రతినిధులు ప్రసంగిస్తున్నారు...కానీ..... ఓటు హక్కుబాధ్యతఉన్న... ప్రజలను ప్రత్యక్షంగానే రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారని జగమెరిగిన సత్యం.... అందువల్ల. నిర్వీర్యం అవుతున్న పంచాయతీరాజ్ వ్యవస్థ.... మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం..... గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని పంచాయతీరాజ్ వ్యవస్థను మూడంచెలుగా 1992లో ఏర్పాటు చేశారు...కాగా గ్రామాలు అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం....అధికారుల బదలాయింపు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో గ్రామాలు ఆర్థికంగా వెనకబడి పోతున్నాయని నివేదికలు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా పరిషత్ చైర్మన్ జడ్పిటిసిలు, ఎంపీటీసీలు రాబోయే కాలానికి కాబోయే సర్పంచులు... ప్రజా ప్రతినిధులకు తలగొక్కుండా గ్రామాల అభివృద్ధికి పై దృష్టి పెట్టి జిల్లా ప్రజల మన్ననలు పొందాలని కోరుతున్నారు.

వైస్ ఎంపీపీ ఈదల రాంబాబును ఘనంగా సన్మానించిన వైట్ల కనక దుర్గారావు.



ఆలమూరు, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీగా ఎన్నికైన ఈదల రామారావు (రాంబాబును) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వైట్ల కనక దుర్గారావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈదల రామారావుకు దుశ్శాలువా కప్పి, ఇండోర్ ప్లాంట్ అందజేసి అభినందనలు తెలిపారు. వైస్ ఎంపీపీగా నూతన బాధ్యతలు చేపట్టిన ఆయన మండల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని దుర్గారావు ఆకాంక్షించారు. అలాగే గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతూ రాంబాబుకు దుర్గారావు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ తరఫున మొగిలి శివన్న నామినేషన్ దాఖలు



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తరఫున మొగిలి శివన్న సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గ్రామంలో ఎన్నికల వాతావరణం నెలకొంది.

కోణిదెల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ తరఫున సగినేల ఉషన్నయ్య నామినేషన్!





ప్రజా జ్యోతి నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని కోణిదెల గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సర్పంచ్ అభ్యర్థిగా సగినేల ఉషన్నయ్య ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.గ్రామంలో ఎన్నికల సందడి మొదలవడంతో ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. కోణిదెల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల పోటీపై గ్రామస్థుల్లో ఆసక్తి నెలకొంది.ఈ సందర్భంగా సగినేల ఉషన్నయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడం, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన వంటి అంశాలే తన ప్రధాన లక్ష్యాలని ఆయన తెలిపారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై జిల్లా ఎస్పీ గారి ప్రత్యక్ష పర్యవేక్షణ

నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక గ్రామాల్లో పర్యటన
-- కంపమల్ల పోలీస్ పికెట్ తనిఖీ.



నంద్యాల:కోవెలకుంట్ల:నవంబర్=21ప్రజాజ్యోతి నంద్యాల జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ గారు పలు నామినేషన్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంపమల్ల గ్రామంలోని పోలీస్ పికెట్‌ను సందర్శించి గ్రామ భౌగోళిక పరిస్థితులు, ఎన్నికల నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులు,శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టిన భద్రత చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నామినేషన్ల ప్రక్రియ నుంచి ఎన్నికల నిర్వహణ వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, అల్లర్లకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైన ప్రాంతాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూ డదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, ఎన్నికల నియమావళి అమలును పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశిం చారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియతో పాటు ఎన్నికలు కూడా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా నంద్యాల జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం
బిఓ ఎస్ డి ప్రియదర్శిని



నంద్యాల:నవంబర్ =21 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా కేంద్రంలో ఎన్నికల కవరేజీలో భాగంగా డిపిఆర్ఓ శాఖ కొన్ని పత్రికలకు ఎలక్షన్ పాసులు మంజూరు చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పాత్రికేయుల సమస్యను పరిష్కరిస్తామని ఓఎస్డి ప్రియదర్శిని పేర్కొన్నారు ఈ సందర్భంగా పవన్ ,అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ ఎన్నికల కవరేజీలో డిపిఆర్ఓ శాఖ సిబ్బంది కొన్ని పత్రికలకు ఎలక్షన్ పాసులు ఇవ్వనందున పోలింగ్ బూతులలో పోలీసుల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు చాలా జిల్లాలలో అన్ని పత్రికలకు ఎలక్షన్ పాసులు మంజూరు చేశారు కావున జిల్లా కలెక్టర్ గారు డిపిఆర్ఓ శాఖకు ఆదేశాలు ఇచ్చి మాకు ఎలక్షన్ పాసులు మంజూరు చేస్తారని మా సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామ న్నారు ఈ కార్యక్రమంలో బొజ్జ నాగేంద్ర, మస్తాన్, మహేష్ యాదవ్, ఎస్ఎండి రఫీ నాగేంద్ర ఇక్బాల్ శీను, జై భరత్ రెడ్డి ,వా.నాగరాజు, పవన్,ఎలిజబెత్ రాణి దాస్, మజీద్, తదితరులు పాల్గొన్నారు

జిన్నూరులో కూటమి సర్పంచ్ అభ్యర్థిగా పెన్మెత్స సతీష్ రాజు నామినేషన్.

భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు గ్రామ ప్రజలు.



పోడూరు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 21. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో కూటమి సర్పంచ్ అభ్యర్థిగా పెన్మెత్స సత్యనారాయణ రాజు (సతీష్ రాజు) శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. సతీష్ రాజు నామినేషన్ కు కూటమి నాయకులు, యువత కార్యకర్తలు అభిమానులతో సహా భారీ ఎత్తున ప్రజలు ర్యాలీగా తరలివచ్చారు. నామినేషన్ అనంతరం సతీష్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆశీస్సులతో సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి తాను ముందుకు వచ్చా నన్నారు. స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తనకు మద్దతుగా నిలిచార ని గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారమిచ్చి తనకు విజయం చేకూర్చాలని కోరుతున్నామన్నా రు. తాను గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. తన తండ్రి జగన్నాథరాజు జ్ఞాపకార్థం గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రానున్న కాలంలో ఈ సేవా కార్యక్రమాల ను మరింత వికృత పరుస్తామని ఆయన తెలిపారు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ జడ్పిటిసి దాసరి మిస్సమ్మ డిసీ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్ గ్రామ టిడిపి అధ్యక్షులు పెన్మెత్స కాశీ విశ్వనాథరాజు ఎంపీటీసీలు పెన్మెత్స విజయ భవాని గుబ్బల శ్రీరామ్ పెన్మెత్స గోపాల రాజు ఎలకల శ్రీను చింతపల్లి శ్రీనివాస్ గిరిగి గోపాలకృష్ణ పితాని వెంకట్ తదితర కూటమి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి దేవనకొండ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తాలిలి వేణు మహారాజ్.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ ప్రతినిధి (రాఘవేంద్ర).దేవనకొండ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి. వేణు మహారాజ్. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే దేవనకొండ గ్రామ సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వేణు మహారాజ్ కోరారు. శనివారం గ్రామంలోని బీసీ కాలనీతో పాటు పలు వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా వేణు మహారాజ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయడం, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తపాల శీను. తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి నిర్ణయమే అంతిమం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నవారు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును విశ్లేషించుకుని ఎక్కడ తప్పులు జరిగాయో గుర్తించాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజలు ఆమోదించడం లేదనే విషయాన్ని ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమ వ్యవహారశైలిని మార్చుకోవాలని హెచ్చరించారు.

ప్రతి ఫలితంపైనా సమీక్ష

స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను నియోజకవర్గాల వారీగా పరిశీలించనున్నట్లు సీఎం స్పష్టం చేశారు. కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, ఓటర్ల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, నాయకుల పనితీరు, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నప్పటికీ దాన్ని గుర్తించకుండా ముందుకు సాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

పంచాయతీ ఎన్నికలపై దృష్టి

రాబోయే పంచాయతీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని ఆదేశించారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం తమ పరిధిని దాటి వ్యవహరించకూడదని, బాధ్యతలను గుర్తుంచుకుని పనిచేయాలని సూచించారు.



పరిషత్ పీఠాల కోసం పంతాలు వద్దు

మరోవైపు కూటమిలో పరిషత్ పదవుల కేటాయింపు వ్యవహారం కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. జడ్పీ చైర్మన్, ఎంపీపీ పదవుల కోసం కొన్ని ప్రాంతాల్లో కూటమి పార్టీల నేతల మధ్య విభేదాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా కడప జడ్పీ చైర్మన్ పదవి విషయంలో బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. శ్రీకాళహస్తి ఎంపీపీ పదవి విషయంలో టీడీపీ, బీజేపీ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక వాయిదా పడిన పరిస్థితి నెలకొంది. పరిషత్ పదవుల విషయంలో వ్యక్తిగత పట్టుదలకు తావులేదని, కూటమి సమష్టిగా తీసుకునే నిర్ణయమే అంతిమమని చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. పదవుల కోసం అలకలు ప్రదర్శించడం, బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయడం సరికాదని హితవు పలికారు. టీడీపీలోనూ కొందరు నేతలు పదవుల విషయంలో అసంతృప్తితో ఉన్నారని పేర్కొంటూ, వారికి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపారు. అయినప్పటికీ వైఖరి మార్చుకోకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యవహారశైలిపైనా అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలే

ఒకవైపు ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష, మరోవైపు కూటమి నేతల మధ్య పదవుల వివాదాలు.. ఈ రెండు అంశాలపై చంద్రబాబు స్పష్టమైన వైఖరి ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజల్లో ఆదరణ పెంచుకోవడం, కార్యకర్తలకు అండగా నిలవడం, కూటమి ఐక్యతను కాపాడటం ఎమ్మెల్యేల ప్రధాన బాధ్యతలని అధిష్ఠానం భావిస్తోంది. ఎన్నికల ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా, పదవుల కోసం పరస్పరం విభేదిస్తే భవిష్యత్తులో రాజకీయంగా నష్టపోవాల్సి వస్తుందని చంద్రబాబు హెచ్చరించినట్లు తెలుస్తోంది.

ప్రజల భాగస్వామ్యంతో గోదావరి పుష్కరాలు!

-మొదటిపేజీ తరువాయి

ముందస్తు ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. పుష్కరాల నిర్వహణ కోసం 22 ప్రభుత్వ శాఖల పరిధిలో మొత్తం 4,862 పనులను ప్రతిపాదించారు. ఇందుకోసం రూ.3,723 కోట్లకు పైగా వ్యయాన్ని అంచనా వేశారు. ఇప్పటివరకు రూ.2,051 కోట్ల విలువైన 2,260 పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. పనులన్నీ నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించారు.

440 ఘాట్లలో మౌలిక సదుపాయాలు

గోదావరి పరివాహక ప్రాంతంలోని 440 ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించనున్నారు. స్నానఘట్టాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే రూ.649 కోట్ల విలువైన 659 పనులు ప్రారంభమయ్యాయి. పారిశుద్ధ్యం, తాగునీరు, లైటింగ్, మరుగుదొడ్ల ఏర్పాట్ల కోసం మరో రూ.464 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఘాట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

పుష్కరాల సమయంలో భారీగా వాహనాలు, భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేయనున్నారు. సుమారు 268 కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వాహనాల పార్కింగ్, భక్తుల రాకపోకలు, ఘాట్లకు చేరుకునే మార్గాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. రద్దీ ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టనున్నారు.

4 వేల బస్సులు.. 1,560 ప్రత్యేక రైళ్లు

భక్తుల రవాణా సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. సుమారు 4 వేల ప్రత్యేక బస్సులతో పాటు 649 గ్రీన్ బస్సులను నడిపేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. రైల్వే శాఖతో సమన్వయం చేసుకుని 1,560 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల నుంచి పుష్కర ఘాట్లకు చేరుకునేందుకు అనుసంధాన రవాణా సౌకర్యాలు కల్పించనున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు, రైళ్ల సంఖ్యను సర్దుబాటు చేయనున్నారు.

135 భాషల్లో ఏఐ చాట్‌బాట్ సేవలు

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పుష్కరాల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఆధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. భక్తులకు సమాచారం అందించేందుకు 135 భాషల్లో సేవలందించే ఏఐ చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఘాట్ల వివరాలు, రవాణా మార్గాలు, వైద్య సేవలు, వసతి సౌకర్యాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని ఈ వ్యవస్థ ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. పుష్కరాల సమయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేలా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనిచేయనుంది.



వైద్య సేవలకు పెద్దపీట

పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 100 పడకలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఘాట్ల సమీపంలో వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అత్యవసర చికిత్సా కేంద్రాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోనున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలున్న భక్తులకు ప్రత్యేక వైద్య సహాయం అందించే విధంగా ప్రణాళికలు రూపొందించనున్నారు.

పోలవరం, కాటన్ బ్యారేజీ పనులపై దృష్టి

పుష్కరాల నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతంలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతుల పనులను కూడా వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఆధునికీకరణ పనులను 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పనులు పూర్తయితే గోదావరి ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

జలమార్గంలో ఫ్లోటింగ్ పంటూన్లు

రాజమహేంద్రవరం నుంచి పోలవరం వరకు సుమారు 40 కిలోమీటర్ల జలమార్గంలో ఆరు ఫ్లోటింగ్ పంటూన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. జలరవాణా సౌకర్యాలను వినియోగించుకోవడంతో పాటు పర్యాటక పరంగా కూడా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ జలమార్గంలో అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయనున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

పుష్కరాల సమయంలో గోదావరి నది కాలుష్యానికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నదిలో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించడం, ఘాట్ల వద్ద నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టనున్నారు. గోదావరి జలాల నాణ్యతను కాపాడటంతో పాటు పర్యావరణహిత పుష్కరాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

పుష్కరాలను కేవలం పుణ్యస్నానాలకే పరిమితం చేయకుండా ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని చాటేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి నదీ హారతి, సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శనలు, దీపాలంకరణ, యోగా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. స్థానిక కళాకారులు, సాంస్కృతిక సంస్థలు, యువతకు ఇందులో భాగస్వామ్యం కల్పించనున్నారు.

ప్రజల భాగస్వామ్యమే కీలకం

పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు సేవలందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారీ జనసందోహం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏపీకి రూ.38,362 కోట్ల పెట్టుబడులు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు తరలివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కియా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సెయింట్-గోబైన్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు పలు కంపెనీలు రాష్ట్రంలో పరిశ్రమలు, హోటళ్లు, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తి చూపించాయి. మొత్తం రూ.38,362.12 కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు సమర్పించగా, వీటి ద్వారా 20,398 మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ ప్రతిపాదనలపై శుక్రవారం సచివాలయంలో ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) సమావేశంలో చర్చించారు. విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన 'పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్' అనంతరం పలు కంపెనీలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. వాటిలో కొన్ని సంస్థలు ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రాథమిక చర్యలు ప్రారంభించాయి. కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.19 వేల కోట్ల పెట్టుబడితో రెండో కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. 330.03 ఎకరాల్లో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా 12 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రస్తుతం పెనుకొండ సమీపంలోని ప్లాంట్‌లో ఏటా 4.30 లక్షల కార్లు తయారవుతున్నాయి. కొత్త ప్లాంట్ అందుబాటులోకి వస్తే మరో 2 లక్షల కార్ల ఉత్పత్తి సామర్థ్యం పెరగనుంది. ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాలని కంపెనీ కోరింది.

శ్రీకాకుళంలో టైటానియం కాంప్లెక్స్

అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ శ్రీకాకుళం జిల్లాలో రూ.13,667 కోట్ల పెట్టుబడితో సమీకృత టైటానియం కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. 2032 నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని, ఈ ప్రాజెక్టు ద్వారా 765 మందికి ఉపాధి కల్పిస్తామని సంస్థ తెలిపింది. ఈ కాంప్లెక్స్‌తో రాష్ట్రంలో టైటానియం ఆధారిత పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. సెయింట్-గోబైన్ సంస్థ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ.1,800 కోట్లతో ఫ్లోట్ గ్లాస్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. రోజుకు 12 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉపాధి లభించనుంది. 2029 అక్టోబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏటీసీ టైర్స్ సంస్థ అనకాపల్లి జిల్లాలోని తన ప్లాంట్‌ను విస్తరించేందుకు ముందుకొచ్చింది. 97.11 ఎకరాల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు రూ.1,047.47 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2029 మార్చి నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విస్తరణ ద్వారా 350 ఉద్యోగాలు కల్పించడంతో పాటు రోజువారీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 టన్నుల మేర పెంచనుంది.

చిత్తూరులో స్మార్ట్ గార్మెంట్ యూనిట్

ఈస్ట్‌మన్ ఎక్స్‌పోర్ట్స్ గ్లోబల్ క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూరు జిల్లాలోని టెనెబండ గ్రామంలో స్మార్ట్ గార్మెంట్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. మూడు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో మొదటి దశ నిర్మాణాన్ని 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా 3,103 మందికి ప్రత్యక్షంగా, 1,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని సంస్థ అంచనా వేసింది.

బయోగ్యాస్, పవన విద్యుత్ ప్రాజెక్టులు

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలో ఆర్‌వీఏఎస్ రీజెన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.66.50 కోట్ల పెట్టుబడితో రోజుకు 12 టన్నుల సామర్థ్యం గల కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 600 మందికి ఉపాధి లభించనుంది. జెంటారి రెన్యూవబుల్స్ ఇండియా క్యాప్టర్ వన్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల జిల్లా బేతంచెర్లలో రూ.1,722 కోట్ల పెట్టుబడితో 210 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

ఏ.కొండూరులో పులి కలకలం!

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు కలగకుండా చూడటంతో పాటు పులికి కూడా హాని జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అటవీ శాఖ ఉన్నతాధికారులతో పులి సంచారం, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.

పులి కదలికలపై నిరంతర నిఘా

ఏ.కొండూరు పరిసరాల్లో పులి ఎక్కడెక్కడ సంచరిస్తోంది? ఏయే ప్రాంతాల్లో దాని అడుగుజాడలు కనిపించాయి? ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టారు? అనే అంశాలపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ దాని సంచార మార్గాలను గుర్తించాలని సూచించారు. పులి ఉన్న ప్రాంతాలపై స్పష్టమైన సమాచారం సేకరించి, సమీప గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

ఆధునిక సాంకేతికతతో ఆపరేషన్

పులి ఆచూకీని వేగంగా గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని పవన్ కల్యాణ్ సూచించారు. థర్మల్ డ్రోన్లు, ఏఐ ఆధారిత కెమెరా ట్రాప్‌లు, ఇతర ప్రత్యేక పరికరాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. పులి సంచార ప్రాంతాలను గుర్తించేందుకు సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి అనుభవజ్ఞులైన పులి ట్రాకింగ్, రెస్క్యూ బృందాలను రప్పించాలని సూచించారు.

గ్రామాల్లో ముందస్తు అప్రమత్తత

పులి సంచరిస్తున్న అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలకు పులి సంచారంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు అటవీ శాఖ సిబ్బందితో నిరంతర గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు.

అధికారుల సమన్వయంతో ప్రత్యేక నిఘా

పులి ఆపరేషన్‌ను పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ స్వయంగా పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. స్థానిక అటవీ శాఖ బృందాలతో పాటు ప్రత్యేక ట్రాకింగ్ బృందాలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల అధికారుల సహకారంతో ముందుకు సాగాలని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా గస్తీని విస్తరించి, పులి కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని ఆదేశించారు.

ప్రజలకు, పులికి హాని జరగకూడదు

పులిని పట్టుకునే క్రమంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టాలు, నిర్దేశిత నిబంధనలు, రెస్క్యూ ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుభవజ్ఞులైన వన్యప్రాణి నిపుణుల పర్యవేక్షణలోనే ఆపరేషన్ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తూనే పులి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలి

పులి సంచారంపై చేపడుతున్న చర్యలను నిరంతరం సమీక్షించాలని, పరిస్థితిలో చోటుచేసుకునే మార్పులను ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. పులిని సురక్షితంగా పట్టుకునే వరకు అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఏ.కొండూరు పరిసర గ్రామాల్లో అటవీ శాఖ నిఘా, గస్తీ చర్యలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

కరవు సీమలో పరిశ్రమల జోరు..

కర్నూలు : ఒకప్పుడు కరవు, వలసలు, ఉపాధి లేమితో సతమతమైన రాయలసీమలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. పెట్టుబడులను ఆకర్షిస్తూ స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఏర్పాటు చేసిన భారీ పానీయాల తయారీ పరిశ్రమ ఉత్పత్తిని ప్రారంభించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతేడాది నవంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ఈ పరిశ్రమ కేవలం 12 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి దశకు చేరడం విశేషం. ఆసియాలోనే అతిపెద్ద పానీయాల తయారీ ప్లాంట్‌గా పేర్కొంటున్న ఈ పరిశ్రమ రాయలసీమ పారిశ్రామిక చరిత్రలో కీలక ముందడుగుగా నిలవనుంది.

క్యాంపా బ్రాండ్‌కు రాయలసీమ కేంద్రం

దశాబ్దాలుగా భారతీయ వినియోగదారులకు పరిచయమైన క్యాంపా బ్రాండ్ ఇప్పుడు రాయలసీమ నుంచి కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. ఓర్వకల్లు ప్లాంట్‌లో క్యాంపా కోలా, వివిధ రకాల పండ్ల రసాలు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారు చేయనున్నారు. మొత్తం 10 ఉత్పత్తి లైన్లతో ఏర్పాటైన ఈ కేంద్రం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఉత్పత్తులను పంపించేందుకు ప్రణాళిక రూపొందించారు.

రూ.1,622 కోట్ల పెట్టుబడితో భారీ ప్లాంట్

ఈ పరిశ్రమ ఏర్పాటుకు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సంస్థ సుమారు రూ.1,622 కోట్ల పెట్టుబడి పెట్టింది. ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ యూనిట్‌ను అభివృద్ధి చేశారు. ప్రాజెక్టు ద్వారా 1,200 మందికి ప్రత్యక్షంగా, మరో 2,400 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు గతంలో వెల్లడించారు. ముఖ్యంగా రవాణా, గిడ్డంగులు, వ్యవసాయం, పండ్ల సేకరణ, సరఫరా వ్యవస్థ వంటి అనుబంధ రంగాలకు ఈ పరిశ్రమ ఊతమివ్వనుంది.

యువతకు సొంత జిల్లాలోనే ఉద్యోగాలు

ఈ పరిశ్రమ ప్రారంభంతో రాయలసీమ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. నంద్యాలకు చెందిన మహేశ్ హరి, కర్నూలుకు చెందిన ఆర్.కె. స్వూర్తి వంటి యువత ఇప్పటికే ఈ పరిశ్రమలో పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి మారాలని, పరిశ్రమలే యువత ఉన్న ప్రాంతాలకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్థానికులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఈ తరహా పరిశ్రమలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేసిన లోకేశ్

ఓర్వకల్లు ప్లాంట్ ప్రారంభంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పానీయాల తయారీ కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటవడం గర్వకారణమని పేర్కొన్నారు. కేవలం 12 నెలల్లోనే నిర్మాణం నుంచి ఉత్పత్తి దశకు చేరడం రాష్ట్రంలో అమలవుతున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి నిదర్శనమని తెలిపారు. ఏపీపై నమ్మకంతో భారీ పెట్టుబడి పెట్టిన రిలయన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రంలో మార్పు

ఓర్వకల్లు ప్రాంతం ఇప్పటికే పలు భారీ పరిశ్రమల ఏర్పాటుతో పారిశ్రామిక కేంద్రంగా ఎదిగే అవకాశాలను కలిగి ఉంది. రిలయన్స్ పానీయాల తయారీ కేంద్రంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, సెమీకండక్టర్, ఇతర తయారీ రంగాల్లో పెట్టుబడుల ప్రతిపాదనలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిపై అంచనాలను పెంచుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు స్థానికంగానే మార్కెట్ లభించడం, రవాణా రంగం విస్తరించడం, చిన్న పరిశ్రమలు ఏర్పడటం వంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

పలసలకు అడ్డుకట్ట.. ఉపాధికి కొత్త బాట

రాయలసీమలో పరిశ్రమల స్థాపన వేగవంతమైతే ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే యువతకు సొంత జిల్లాల్లోనే ఉపాధి లభించే అవకాశం ఉంటుంది. స్థానిక వనరులను వినియోగించుకుంటూ పరిశ్రమలు అభివృద్ధి చెందితే రైతులు, రవాణా కార్మికులు, చిన్న వ్యాపారులు, సేవారంగాల వారికి కూడా ప్రయోజనం చేకూరుతుంది. ఓర్వకల్లు రిలయన్స్ ప్లాంట్ ఈ దిశగా కీలక ముందడుగుగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు కార్యరూపం దాల్చితే రాయలసీమ పారిశ్రామికంగా కొత్త గుర్తింపు పొందే అవకాశముంది.

శంఖవరం సర్పంచ్ అభ్యర్థిగా పర్వత జానకీ దేవి నామినేషన్ దాఖలు

వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో నామపత్రాల సమర్పణ





శంఖవరం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పర్వత జానకీ దేవి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో పాటు గ్రామ ప్రజల సహకారంతో శంఖవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్ త్రిమూర్తులుకి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. శంఖవరం మండల మాజీ ఎంపీపీ పర్వత గుర్రాజు (రాజబాబు) సతీమణి అయిన పర్వత జానకీ దేవి ప్రస్తుతం శంఖవరం మండల లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు.నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఆమెకు మద్దతుగా పర్వత వివేక్ ,బొమ్మిడి సత్యనారాయణ, దేవారపు బుజ్జి, ఆచంట వెంకటేశ్వరరావు, భరత్, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనంతగిరి ఏ.పీ టూరిజం రెస్టారెంట్లో టీలు తాగితే ఆసుపత్రి పాలు.

టీలు త్రాగిన వెంటనే కొందరికి కడుపునొప్పి. ఉబ్బరం.



అనంతగిరి మండలం. నవంబర్ 21. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి పంచాయతీ. అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు స్థానిక ఎం.పీ.టీ.సీ మురళి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహణపై కూటమి నాయకులతో అనంతగిరి ఏ.పీ టూరిజం రెస్టారెంట్లో చర్చ సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నాయకులకు ఎం.పీ.టీ.సీ మురళి సుమారు 30. టీలు ఆర్డర్ వేశారు ఒక్కొక్కటి ఖరీదు 32. రూపాయలు ఈ విధంగా మొత్తం టీలు కు 700. రూపాయలు బిల్లు టూరిజం సిబ్బంది వేశారు. ఇదిలా ఉండగా 32.రూపాయలు ఖరీదు తగ్గట్టుగా టీలలో నాణ్యత లేదు కల్తీ పాలు. కల్తీ టీ పొడి కలిపి టీలు చేసినట్లుగా ఉంది టీలు తాగిన వెంటనే కొందరు నాయకులకు కడుపునొప్పి కడుపుబ్బరం మొదలైంది అనంతగిరి రెస్టారెంట్లు టీలుతాగిన భోజనాలు చేసిన. ఆసుపత్రి పాలు కాక తప్పదని నాయకులు శనివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు తెలిపారు. అనంతగిరి ఏ.పీ టూరిజం సిబ్బంది నాణ్యతలేని టీలు.కాపీలు భోజనాలు అందించి పర్యాటకుల నుండి స్థానికుల నుండి దోపిడీ చేస్తున్నారని వివరంగా ఆరోపించారు.అనంతగిరి టూరిజం శాఖ సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులకు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

నూతన వదూవరులను ఆశీర్వదించిన బీసీ:ఇందిరారెడ్డి



బనగాన పల్లె:నవంబర్=21 ప్రజాజ్యోతి బనగానపల్లె మండలం కాపులపల్లె గ్రామానికి చెందిన శ్రీమతి ఆవుల దస్తగిరమ్మ మరియు రామచంద్రారెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు బనగానపల్లె పట్టణంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

ఆకలి తీరుద్దాం సేవా బృందం మానవత్వానికి మరో నిదర్శనం



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని గుర్తించి సురక్షితంగా స్వగ్రామానికి పంపించిన పామిడి సేవా బృందం అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో గత నాలుగు ఐదు రోజులుగా దిక్కుతోచని స్థితిలో, ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్న హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తిని ఆకలి తీరుద్దాం సేవా బృందం సభ్యులు గుర్తించారు.ఆ వ్యక్తి పరిస్థితిని గమనించిన సేవా బృందం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి, అతని వివరాలు, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం అతని వివరాలను సేకరించి, అతడిని సురక్షితంగా తన సొంత ఊరికి పంపించే ఏర్పాట్లు చేశారు.ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడమే కాకుండా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడి, దిక్కుతోచని స్థితిలో ఉన్నవారికి దారి చూపించడమే తమ సేవా బృందం ముఖ్య ఉద్దేశమని సభ్యులు తెలిపారు.మానవ సేవే మాధవ సేవ.సమాజంలో ఇలాంటి అభాగ్యులకు మనమందరం మానవత్వంతో అండగా నిలవాలని ఆకలి తీరుద్దాం సేవా బృందం సభ్యులు పిలుపునిచ్చారు. ఆకలి తీరుద్దాం సేవా బృందం పామిడి మానవత్వమే మా మతంసేవే మా లక్ష్యం.ఈ మానవతా సేవా కార్యక్రమానికి సంబంధించిన వార్తను తమ విలువైన పత్రికల్లో ప్రచురించి మా సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

వైఎస్ఆర్సిపి నాయకుడిపై హత్యాయత్నం.. తీవ్రంగా ఖండిస్తున్నాం.. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



నంద్యాల:శ్రీశైలం:నవంబర్ =21ప్రజాజ్వోతి శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని శ్రీశైలంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లయ్యపై శుక్రవారం రాత్రి జరిగిన దాడి ఘటనను మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి టీడీపీ వర్గీయులే కారణమని ఆయన ఆరోపించారు. దాడిలో తీవ్రంగా గాయపడి నంద్యాల జిల్లా సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుల్లయ్యను శనివారం శిల్పా చక్రపాణి రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. పలు అంశాలను ప్రస్తావించారు..దాడిపై ఆరోపణలు: శ్రీశైలం దేవస్థానం పరిధిలో పుల్లయ్యపై టీడీపీకి చెందిన మణికంఠ, కాశయ్య, భూపాల్‌తో పాటు మరో పదిమంది కర్రలు, రాడ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారని శిల్పా ఆయన ఆరోపించారు. పవిత్ర పుణ్యక్షేత్ర ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమని అన్నారు.ప్రభుత్వ పనితీరుపై విమర్శలు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా టీడీపీ నాయకులు పోలీసుల సహకారంతో అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. హెచ్చరిక మరియు డిమాండ్లు: ప్రస్తుతం జరుగుతున్న దాడులు, ఘటనలన్నింటినీ తాము 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నామని, భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, శ్రీశైలం ప్రాంతంలో ప్రశాంతతను కాపాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు తగిన రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

కూనవరం పీహెచ్‌సీలో ఏబీ ఫౌండేషన్ సేవా కార్యక్రమం







రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ
నిరుపేదలకు అండగా ఏబీ ఫౌండేషన్
-- చైర్మన్ కుంజ అనిల్

కూనవరం, నవంబర్ 21:(ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) పోలవరం జిల్లా కూనవరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఫౌండేషన్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ ఫౌండేషన్ చైర్మన్ కుంజ అనిల్ మాట్లాడుతూ.. నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా నిలవడమే ఏబీ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి శనివారం ఏదో ఒక రూపంలో, ఎక్కడో ఒకచోట పేదలకు సహాయం చేస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయాలనే సంకల్పంతో ఫౌండేషన్ ముందుకు సాగుతోందని, నిరుపేదలకు చేయూతనివ్వాలనే ఆలోచన ఉన్నవారు ఏబీ ఫౌండేషన్‌కు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కె. కిరణ్ బాబు, టి. వినోద్, జల్లారపు రాము, కూనవరం పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

తమకు దొరికిన 31 కాసుల బంగారు గొలుసును బాధితులకు తిరిగి అందించిన బలభద్రుని దుర్గాప్రసాద్ దంపతులకు సత్కారం.



ఆలమూరు, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు చొప్పెల్ల గ్రామానికి చెందిన వైశ్యులు బలభద్రుని దుర్గాప్రసాద్, సత్యలలితాదేవి దంపతులు. గత మంగళ వారం మండపేటలో వైశ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో చక్కా రాంబాబు, వల్లి దంపతులకు చెందిన సుమారు 31 కాసుల బంగారు గొలుసు పోగొట్టుకోగా, అది దొరికిన ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన బలభద్రుని దుర్గాప్రసాద్ దంపతులు ఎంతో నిజాయితీగా తిరిగి చక్కా రాంబాబు, వల్లి దంపతులకు అందజేశారు.ఈ నేపథ్యంలో చొప్పెల్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి భారీ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మండపేటకు చెందిన రాంబాబు దంపతులు, బంగారు గొలుసును తిరిగి అందించిన దుర్గాప్రసాద్, సత్యలలితాదేవి దంపతులను అభినందించి, రూ.5 వేల నగదు బహుమతిగా అందజేసి ఘనంగా సత్కరించారు.అయితే తమకు అందజేసిన రూ.5 వేల నగదు బహుమతిని స్వీకరించేందుకు నిరాకరించిన దుర్గాప్రసాద్ దంపతులు, ఆ మొత్తాన్ని తమ గ్రామంలో నిర్మించనున్న శ్రీశ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి వారి భారీ విగ్రహ నిర్మాణానికి విరాళంగా అందించాలని కోరారు. దీంతో ఆ నగదును స్వామివారి ఆలయానికి విరాళంగా సమర్పించారు. తమకు దొరికిన బంగారు గొలుసును బాధ్యతగా తిరిగి అందజేయడమే కాకుండా, తమకు వచ్చిన నగదు బహుమతిని సైతం దేవాలయానికి విరాళంగా అందించిన బలభద్రుని దుర్గాప్రసాద్, సత్యలలితాదేవి దంపతుల నిజాయితీ, భక్తిభావంపై చొప్పెల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

బాల్య వివాహాల నిర్మూలనతోనే బాలికల బంగారు భవిష్యత్తు

ఎటపాక కేజీబీవీ, పినపల్లి ఉన్నత పాఠశాలలో 'బాల్య వివాహ రహిత భారత్' అవగాహన సదస్సు

బాల్య వివాహాల అనర్థాలు, చట్టబద్ధమైన వయస్సుపై విద్యార్థినులకు అవగాహన

1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని అధికారుల సూచన





ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బాల్య వివాహ రహిత భారత్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎటపాక మండలంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎటపాక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి. అరుణ ఆధ్వర్యంలో, నెల్లిపాక సెక్టర్ పరిధిలోని ఎటపాక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, పినపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. వివాహానికి సంబంధించిన చట్టబద్ధమైన వయస్సు నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా కీలక బాధ్యత వహించాలని, ప్రతి బాలికకు ఉన్నత విద్య, మెరుగైన ఆరోగ్యం, సమాన అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు సమాచారం అందించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాళ్లు కె. రాధమ్మ, పావని, మహిళా పోలీసులు భారతి, అరుణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాలల కోసం.. మరో పోరాటం చేస్తాం

ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే మంజూరు చేసి అర్హులైన మాలలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

మాల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు



నంద్యాల నవంబర్ =21 ప్రజాజ్యోతి మాలల కోసం మరో పోరాటం చేస్తామని మాల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని మాల మహానాడు జిల్లా కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బండి దేవాంతకుడు అధ్యక్షతన జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దస్తగిరి హాజరయ్యారు. ఈ సమావేశంలో అశోక్ బాబు మాట్లాడుతూ... మాలలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను వెంటనే అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సిద్ధికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఒక అంబేద్కర్ భవనం తో పాటు అంబేద్కర్ విగ్రహముల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మరి ముఖ్యంగా మాలలకు పట్టణ గ్రామస్థాయిలో స్మశాన వేర్పాటు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మాలలకు చెందిన అసైన్డ్ భూములను సత్వరముగా వారికి హక్కులను కల్పించడం కోసం పోరాటం చేస్తామన్నారు. మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దస్తగిరి మాట్లాడుతూ.. ఫిబ్రవరి మాసంలో నంద్యాల జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలోని మాల మహానాడు నాయకులు, మాల ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిస్తున్నామన్నారు. గ్రామస్థాయిలోని వెట్టి కాపురులకు, బేగరులకు ప్రోత్సాహ వేతనం ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసి పుల్లయ్య, మాల ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర వీరేష్ , మాల మహానాడు ఎస్సి హాస్టల్ వార్డెన్ లో రాయలసీమ అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు, మాల మహానాడు నంద్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కొప్పెర రాజేంద్ర, మద్దూరు సర్పంచ్, మాల మహానాడు సీనియర్ నాయకులు మద్దిలేటి, స్మశాన వాటిక కార్మిక రాష్ట్ర అధ్యక్షులు టి నాగరాజు, మాల మహానాడు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మాల మహానాడు సింగిల్ నాయకులు కె.జె శ్రీనివాసులు తదితర మాల మహానాడు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

వి.ఆర్.పురం,మండలాన్ని అభివృద్ధిపథంలో నడుపిస్తా!..





పోలవరం నిర్వాసితులకు న్యాయం కోసం అధికారులు దృష్టికి తీసుకుకోనివెళ్తా!..

జడ్పీ.టి.సి,బంధం విజయలక్ష్మి!..

వరరామచంద్రాపురం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి) వి.ఆర్. పురం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఏలాంటి విభేదాలు మనస్పర్థలు తలెత్తకుండా, అన్నీ వర్గాల అభ్యున్నతికి, కృషి చేస్తానని, జడ్పీ. టి.సి, బంధం విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో కలెక్టర్ దినేష్ కుమార్, సీ.ఈ.ఓ పురుషోత్తమరావు, ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నావిజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. వరరామచంద్రాపురం, మండలంలో ఏలాంటి విబేధాలకు తావు లేకుండా అన్నీ వర్గాల సమ గ్రాభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. రాజ్యాం గబద్దంగా ప్రమాణ స్వీకారం చేశానని వివరించారు. విలీన మండలాల్లో చెప్పుకోలేని ఎన్నో సమస్యలు తిష్ట వేసుకొని ఉన్నాయని, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి, చెప్పానని సూచించారు. పోలవరం నిర్వాసితులకు, న్యాయం చేయాలని, సర్వేల్లో పేర్లు రాణి వారిని గుర్తించి, వారికి కూడా ఫ్యాకేజీ ఏర్పాటుకు అధికారులు సహాకారం ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ కు సూచించి నట్లు చెప్పారు. నన్ను రేఖపల్లి, సర్పంచ్ గా, ఒకసారి రేఖపల్లి, ఎం. పి. టి.సి,గా రెండవ సారి గెలిపించారని ఆమె గుర్తు చేసుకోని సంతోషించారు. మళ్లీ వరరామచంద్రాపురం, జడ్పీ. టి.సి.గా, ఆధరించారని మీ రుణం ఐదేళ్లు సేవలు అందించి మీ కష్టాల్లో పాలు పంచుకొని తీర్చుకుంటానని వెల్లడించారు. పార్టీలకు అతీ తంగా పనిచేసి నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తానన్నారు. మన్యం ఆదివాసీ బిడ్డగా నన్ను ఆశీర్వదించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలుతన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి భాధ్యతా యుతంగా సేవలు అందిస్తానని, సూచించారు. ప్రజా సంక్షేమ మేధ్యేయంగా అవినీతికి తావులేకుండా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. మండల ప్రజలు ఇచ్చిన సహాకారంతో ప్రజాసేవకు అంకితంమౌతానని తెలిపారు.

ఉపాధి పనుల్లో విషాదం.. గుండెపోటుతో మహిళా కూలీ మృతి

పని చేస్తుండగానే ఒక్కసారిగా కుప్పకూలిన పీడియాలు వెంకట నర్సు

ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూత

మృతదేహానికి నివాళులర్పించి, రూ. 2 వేల తక్షణ ఆర్థిక సాయం అందించిన మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):కడుపు నింపుకునేందుకు ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఓ మహిళా కూలీ, పని ప్రదేశంలోనే అస్వస్థతకు గురై ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటన ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పీడియాలు వెంకట నర్సు (55) రోజువారీ కూలీ పనుల్లో భాగంగా శనివారం ఉదయం ఉపాధి హామీ పనులకు హాజరైంది. తోటి కూలీలతో కలిసి పని చేస్తుండగా ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. గమనించిన తోటి కూలీలు, స్థానికులు వెంటనే అప్రమత్తమై ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) తరలించే ప్రయత్నం చేశారు. అయితే, ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే ఆమె తుదిశ్వాస విడిచింది. వెంకట నర్సు గుండెపోటుతో మృతి చెందినట్లు పీహెచ్‌సీ వైద్యులు ధృవీకరించారు. తోటి కూలీ కళ్లముందే కుప్పకూలి మరణించడంతో ఉపాధి పనుల వద్ద తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకట నర్సు మరణవార్త తెలియగానే కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. వారి ఆర్తనాదాలతో గన్నవరం గ్రామంలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న ఉపాధి హామీ, రెవెన్యూ శాఖల అధికారులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతికి గల కారణాలు, అక్కడి పరిస్థితులపై విచారణ చేపట్టి పంచనామా నిర్వహించారు.

మాజీ వైస్ ఎంపీపీ పరామర్శ.. ఆర్థిక సాయం



విషయం తెలుసుకున్న ఎటపాక మాజీ వైస్ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొంతు మంగేశ్వరరావు వెంటనే గన్నవరంలోని వెంకట నర్సు నివాసానికి చేరుకున్నారు. ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకట నర్సు ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు రూ. 2 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి ఆధారమైన వెంకట నర్సు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటూనే మరణించడంతో



ఆమె కుటుంబం రోడ్డున పడిందని స్థానికులు, ప్రజాప్రతి నిధులు ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో (పని ప్రదేశంలో) ప్రాణాలు కోల్పోయినందున ఉపాధి హామీ నిబంధనల ప్రకారం మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే తగిన ఎక్స్-గ్రేషియా (ఆర్థిక పరిహారం) ప్రకటించి ఆదుకోవాలని స్థానిక నాయకులు, గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

గొడవలకు దిగితే చర్యలు తప్పవు

ఎస్సై తిమ్మారెడ్డి



నందవరం, నవంబర్ 21(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని హలహర్వి లో శనివారం తెల్లవారుజామున నందవరం ఎస్సై తిమ్మారెడ్డి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిబ్బందితో కలిసి గ్రామంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి గొడవలకు దిగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలన్నారు. ఓటర్లను భయపెట్టిన ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా హలహర్వి గ్రామానికి చెందిన నల్లబోతుల రవి (27)ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 20 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి విశేష పూజలు



చాగలమర్రి , నవంబర్ 21(ప్రజాజ్యోతి న్యూస్) ; చాగలమర్రిలో శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు.మహిళలందరూ అమ్మవారి యందు లలిత సహస్రనామాలు పఠించారు.ఉభయదారులుగా దేవతి నాగేంద్రుడు ధర్మపత్ని మహాలక్ష్మి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా కార్తీక శుక్రవారం పూజ.....



చాగలమర్రి , నవంబర్ 21(ప్రజాజ్యోతి న్యూస్) ; నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక శుక్రవారం సందర్భంగా శివపార్వతుల పల్లకి ఉత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు జంగం చంద్రశేఖరయ్య ఆధ్వర్యములో శివ పార్వతులకు విశేష హారతులు సమర్పించారు.ఉభయదా రులుగా ఆలయ కోశాధికారి గొంగడి నాగ రమేష్ ధర్మపత్ని ఉషారాణి మిరియాల శివ ప్రసాద్ ధర్మపత్ని హరిప్రియ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.అత్యంత వైభవంగా నందికొళ్ళ నృత్యంతో అలరించారు. భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కోరే రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షుడు కోరే అమరేశ్ ధర్మకర్త అంగడి ప్రసాద్ , కార్యదర్శి తోటపల్లి చిన్నయ్య కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

శంఖవరం: నవంబర్ 21, (ప్రజా జ్యోతి న్యూస్) మండలంలో గల కత్తిపూడి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కత్తిపూడి గ్రామానికి చెందిన, ఐతు సత్తిబాబు 56 తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు.శంఖవరం మండలం కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కత్తిపూడి గ్రామానికి చెందిన ఐతు సత్తిబాబు ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా, అన్నవరం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై అన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశు పక్షాదులతో సిరి సంపదలతో రాష్ట్రం, శుభిక్షంగా ఉండాలి!..

శనివారం శ్రీ తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనం!...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!...











వరరామచంద్రాపురం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం జిల్లా, చింతూరు డివిజన్, వరరామచంద్రాపురం, మండలం, శుభిక్షంగా ఉండాలని, శనివారం, ఉదయం శ్రీతిరుమల, శ్రీ తిరుపతి, శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని వి.ఐ. పి, దర్శనం ద్వారా శ్రీ స్వామి వారిని సతీ సమేతంగా సందర్శించుకున్నామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల, హక్కుల, సంరక్షణ, కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనం చేసే పని ఏదైనా మన జీవన విధానం బట్టే విలువలు ఉంటాయని, దైవాత్మి కాన్ని అనునిత్యం అనుసరి స్తే సంకల్ప బలం, దైవ బలంతోడై అద్భుతమైన ఫలితాలు సంభవిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి మనస్సుతో చేసే పని ఏదైనా దైవ బలం కలిగి ఉంటుందని, దైవం ఇందుగలదు అందులేదని సందేహం లేదు. మనం ఎందేందు వెతికితే దైవం ఉంటుందని చెప్పారు.ప్రతీ మనిషి జీవితంలో ఏదోఒక అద్భుతమైన ఆరాధన భావము ఉంటుందని, సూర్య కిరణాలు లేలేత చిరు ధరహాసంతో ఉసస్సు పలికే మధుర స్వాగతంతో వస్తుందని, ప్రకృతి తన ఒడిని విప్పి కొత్త ఆశల రెక్కలు తొడిగింది. మనిషి జీవితం ఎప్పుడు అవసరాన్ని బట్టి మార్పు రావాలి, మంచిని ఎంచుకోవాలని, సూచించారు. కళల తీరాల వైపు సాగే పయనం, ఓటమి నిజయించే నిరంతర సాధన ప్రతీ మనిషికి అవసరమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కష్టాల చీకటి తెరలను తొలగించి, కన్నీటిని తుడిసే తత్వాన్ని ప్రతీఒక్కరూ పాటిస్తే సమాజమార్పు సాధ్యమని విన్నవించారు. మానవ ప్రయత్నం, నదీ ప్రవాహం లా సాగి పోవాలి ఏ అడ్డం కులైనా దాటి పోవాలి, మంచి కార్యక్రమం చేసే సమయంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా చేస్తూ పోవడమేనని, దానికి దైవబలం తోడుగా ఉంటుందని నమ్మాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మనం చేసే ప్రతీ పనిని నిర్ణయించేది దైవత్వమేనని అందులో భాగంగా నేడు శ్రీ తిరుమల శ్రీ తిరుపతి స్వామి వారిని, దర్శనం చేసుకున్నామని, ప్రజలు శుభిక్షంగా ఉండాలని సూచించారు. జీవితం ఓ అందమైన పుస్తకం, అందులో ప్రతీ పేజీ ఒక కొత్త అనుభవం, ఎత్తు పల్లాలు లేని దారి ఉందాని ఆయన అన్నారు. కష్టాలులేని జీవితం ఎక్కడుంది. గతం ఒక జ్ఞాపకంలా మారాలి, వర్తమానం ఒకచక్కని అవకాశంలా భావించి, భవిష్యత్తును ఓ అద్భుతమైన స్వప్నంగా మార్చుకోని ముందుకు సాగితే అద్భుతాలు మనముందు ఆవిష్కరించ బడతాయని స్పష్టంగా వివరించారు.నా రాష్ట్రం పశుపక్షాదులతో, సిరి సంపదలతో, ధనధాన్యాలతో, బోగభాగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడిని వెడుకున్నానని సూచించారు.ప్రతీక్షణం నూతనోత్సాహం,ప్రతీ ఉదయం ఒకగొప్పసందేశం ఆశా వాదం మని, ఈ జీవన ప్రయాణం, శ్రీ తిరుమల, తిరుపతి యాత్రకుబలం, అదే ప్రతీ మనిషి విజయానికి మూలమని ఆయన భక్తి భావంతో చెప్పారు.

రైతుల కష్టాలకు 15 రోజుల్లోనే చెక్..

పోలవరం కలెక్టర్ కు ఘన సన్మానం!

రెండేళ్ల విద్యుత్ కష్టాలకు తెర పురుషోత్తపట్నానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

కలెక్టర్ కె.దినేష్ కుమార్, ఐటీడీఏ పీఓ సూరపాటి ప్రశాంత్ కుమార్‌లను శాలువాలతో సత్కరించిన అన్నదాతలు

సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సోషల్ మీడియా కమిటీ అధ్యక్షుడు గొంగడి వెంకటరామిరెడ్డి

ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): రైతుల సమస్యలను మానవీయ కోణంలో అర్థం చేసుకుని, కేవలం 15 రోజుల్లోనే పరిష్కార చర్యలు చేపట్టిన పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీఓ) సూరపాటి ప్రశాంత్ కుమార్, ఐఏఎస్ లకు అన్నదాతలు బ్రహ్మరథం పట్టారు. ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామ రైతులు శనివారం రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పురుషోత్తపట్నం గ్రామంలో గత రెండేళ్లుగా లో-వోల్టేజీ, విద్యుత్ అంతరాయాలు రైతులను తీవ్రంగా వేధిస్తున్నాయి. గ్రామంలోని ఒకే ఒక్క 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై సుమారు 20 మంది రైతుల వ్యవసాయ బోర్ల భారం పడటంతో తరచూ ఫ్యూజులు కాలిపోయేవి. పంటలకు సకాలంలో నీరందించలేక, పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయేవారు. అన్నదాతల ఆవేదనను గుర్తించిన గుండాల మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత ఎటపాక మండల సోషల్ మీడియా కమిటీ విభాగం అధ్యక్షుడు గొంగడి





వెంకటరామిరెడ్డి ఇటీవల రైతులతో కలిసి కలెక్టర్ కె.దినేష్ కుమార్‌ను కలిసి సమస్యను వివరించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల చొరవతో కేవలం 15 రోజుల వ్యవధిలోనే అదనపు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కావడమే కాకుండా, పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యాయి. నూతన ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో విద్యుత్ లోడ్ సమస్య తీరి, సాగునీటికి ఆటంకాలు తొలగిపోయాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసి తమ సాగుకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, ఐటీడీఏ పీఓ సూరపాటి ప్రశాంత్ కుమార్‌లకు ఈ సందర్భంగా పురుషోత్తపట్నం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పెన్షనర్స్ ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కడప జిల్లా నూతన పెన్షనర్స్ ఫోరం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ లో జరిగిన పెన్షనర్స్ ఫోరం సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు- ఎస్ మస్తాన్ భాష అధ్యక్షులు - ఎస్ ఓబుల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి - ఆర్ శివ మోహన్ సహాధ్యక్షులు - కే శ్రీనివాసరెడ్డి,ఉషా తులసి ట్రెజరర్ - ఎస్ శివశంకర్ రెడ్డి జిల్లా కార్యదర్శులుగా భాస్కర్ రెడ్డి పోరుమామిళ్ల, శ్రీరాములు రెడ్డి కడప, ఇబ్రహీం కడప, శివరామయ్య కడప, పాపయ్య, చెంగల్ రాజు రాజంపేట, డివి రవీంద్రుడు జమ్మలమడుగు, ఏవి చలపతి మైదుకూరు, ఎస్ వి సుబ్బరాజా బద్వేల్, కొండారెడ్డి పులివెందుల, చలపతి కమలాపురం, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓబుల్ రెడ్డి మరియు శివ మోహన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ తో కలిసి పోరాడుతామని తెలిపారు. జిల్లాలోని పెన్షనర్లు అందరూ ఏకమై సమస్యల పరిష్కారానికి





నడుం బిగించి యునైటెడ్ పెన్షన్ ఫోరంతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 28న నవోదయ ప్రవేశ పరీక్ష

ఏడు కేంద్రాల్లో 1,504 మంది విద్యార్థులు..

80 సీట్ల భర్తీకి పరీక్ష



ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 2027-28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 28న జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష (జె.ఎన్.వి.ఎస్.టి) నిర్వహించనున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జి బి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం ఏడు పరీక్షా కేంద్రాల్లో 1,504 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రెండు గంటల పాటు కొనసాగుతుందని వివరించారు. విద్యార్థులు ఎలాంటి ఆలస్యం లేకుండా ఉదయం 10:30 గంటలకే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆరో తరగతిలో మొత్తం 80 సీట్ల భర్తీకి ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షకు అవసరమైన హాల్‌టికెట్‌తో పాటు సూచించిన ఇతర సామగ్రిని తీసుకురావాలని, పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జి బి.వి. శ్రీనివాసరావు సూచించారు.

బద్వేల్ మండలం రాజుపాలెం పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవం

- రాజుపాలెం సర్పంచ్ గా బొమ్మన సుబ్బరాయుడు

- రాజుపాలెం ఉపసర్పంచ్ గా తంగా సుభాషిణి



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)బద్వేల్ మండలం రాజుపాలెం పంచాయతీ సర్పంచ్ గా బొమ్మన సుబ్బరాయుడు ,10 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు.ఏకగ్రీవం గా ఎన్నికైనటువంటి బిజెపి బొమ్మన సుబ్బరాయుడు, వార్డు సభ్యులు స్వర్ణ పుట్టాయ పల్లె సచివాలయం నందు శనివారం సాయంత్రం రిటర్నింగ్ ఆఫీసర్ నుండి డిక్లరేషన్ అందుకున్నారు.రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో రాజుపాలెం పంచాయతీ ఏడో వార్డు నుండి మెంబర్ గా ఎన్నికైన తంగా సుభాషిణి ని వార్డు సభ్యులు అందరూ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేడంగిలో కూటమి సర్పంచ్ అభ్యర్థిగా యర్రంశెట్టి నాగపద్మ నామినేషన్.



పోడూరు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రాము. నవంబర్ 21. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం వేడంగి గ్రామంలో కూటమి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా యర్రంశెట్టి నాగపద్మ శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కు కూటమి నాయకులు, యువత కార్యకర్తలు అభిమానులతో పాటు గ్రామ ప్రజలు తరలివచ్చారు. యర్రంశెట్టి నాగ పద్మ తొలుత గ్రామంలోని ఆలయాలను సందర్శించారు. గోగులమ్మ అమ్మవారి గుడివద్ద అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులతో కలిసి పూజలు జరిపారు. అనంతరం కూటమి నాయకులు వెంట రాగా అక్కడకు చేరుకున్న ప్రజలతో కలిసి పాదయాత్రగా ప్రధాన రహదారి మీదుగా పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కెనాల్ రోడ్ వరకూ ఎన్నికల ప్రచారం జరిపారు.

ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా.



కొతాళం నవంబర్ 21 ప్రజా జ్యోతి తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్టేషన్ స్టేషన్ బసవరాజు సతీమణి రామలక్ష్మి గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కార ములు మన గ్రామంలో పుట్టి, మీ అందరి మధ్య పెరిగిన మీ ఇంటి ఆడపడుచుగా మీ ముందుకు వస్తున్నాను. మన ఏరిగేరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను.మన గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యలు, రహదారులు, పారిశు ధ్యం మరియు మహిళల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మీకు మాట ఇస్తున్నాను.ఒక ఆడపడుచుగా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నేను నా భర్త తీసుకుంటాము.దయచేసి మీ అమూల్యమైన ఓటు వేసి,నన్ను ఆశీర్వదించి, మీకు సేవ చేసే ఒక్క అవకాశం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీ ఇంటి ఆడపడుచు.ఎస్.రామలక్ష్మి ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

ఆలమూరు మండలంలో నామినేషన్ల పరిశీలన అనంతరం సర్పంచ్ స్థానాలకు 98 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 588 మంది అభ్యర్థులు



ఆలమూరు, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు మండలంలో ఈ నవంబర్ నెల 29 న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం చెల్లుబాటైన అభ్యర్థుల వివరాలను ఎంపీడీవో ఏ రాజు తెలియజేసిన వివరాల ప్రకారం ఈ నెల 21వ తేదీన నిర్వహించిన నామినేషన్ల పరిశీలన అనంతరం రూపొందించిన ప్రొఫార్మా నివేదిక ప్రకారం ఆలమూరు మండలంలోని మొత్తం 18 గ్రామాల్లో 18 సర్పంచ్ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగా, 208 వార్డు సభ్యుల స్థానాలకు కూడా ఎన్నికల ప్రక్రియ చేపట్టారు.వీటిలో సర్పంచ్ పదవులకు మొత్తం 98 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటైనట్లు నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా వార్డు సభ్యుల స్థానాలకు 588 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటైనట్లు వెల్లడించారు.

గ్రామాల వారీగా చెల్లుబాటైన నామినేషన్ల వివరాలు:

1. ఆలమూరు -- సర్పంచ్ 8, వార్డు సభ్యులు 42.
2. బడుగువానిలంక -- సర్పంచ్ 7, వార్డు సభ్యులు 29.
3. చెముదులంక -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 36.
4. చింతలూరు -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 34.
5. చొప్పెల్ల -- సర్పంచ్ 5, వార్డు సభ్యులు 29.
6. గుమ్మిలేరు -- సర్పంచ్ 8, వార్డు సభ్యులు 22.
7. జొన్నాడ -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 53.
8. కలవచర్ల -- సర్పంచ్ 5, వార్డు సభ్యులు 21.
9. మడికి -- సర్పంచ్ 3, వార్డు సభ్యులు 35.
10. మోదుకూరు -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 20.
11. మూలస్థానం -- సర్పంచ్ 8, వార్డు సభ్యులు 43.
12. నర్సిపూడి -- సర్పంచ్ 9, వార్డు సభ్యులు 36.
13. నవాబుపేట -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 24.
14. పెదపల్ల-- సర్పంచ్ 8, వార్డు సభ్యులు 44.
15. పెనికేరు -- సర్పంచ్ 3, వార్డు సభ్యులు 18.
16. పినపల్ల -- సర్పంచ్ 6, వార్డు సభ్యులు 42.
17. సంధిపూడి -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 28.
18. సూర్యారావుపేట -- సర్పంచ్ 4, వార్డు సభ్యులు 32.

మొత్తం వివరాలు: 18 సర్పంచ్ స్థానాలకు 98 మంది, 208 వార్డు సభ్యుల స్థానాలకు 588 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి.ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తదుపరి ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ప్రచార సమయంలో ఎలాంటి ప్రలోభాలకు, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడరాదని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.నామినేషన్లు చెల్లుబాటైన సంఖ్య ఆధారంగా మాత్రమే ఈ వివరాలు వెల్లడించబడ్డాయి. తుది అభ్యర్థుల పోటీ పరిస్థితి,ఈ నెల 24వ తేదీన నామినేషన్లు ఉపసంహరణల అనంతరం స్పష్టమవుతుంది.

ఆదివాసీ యువకుడి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏజెన్సీలో ఆదివాసీల రక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలి
జాతీయ ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు నమోదు




ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): భద్రాచలంలో కోయ ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ కుమార్ (22) దాడిలో మృతిచెందిన ఘటనపై జాతీయ స్థాయిలో న్యాయపోరాటానికి శ్రీకారం చుట్టినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర వెల్లడించారు. ఈ ఘటనపై వారు సంయుక్తంగా చేసిన ఫిర్యాదును జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) స్వీకరించి, 2026 నవంబర్ 20న 83039/ఇన్/2026 డైరీ నంబర్‌తో కేసు నమోదు చేసి తదుపరి విచారణకు స్వీకరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని రామాలయం సమీపంలో ఉన్న సత్యసాయి లాడ్జి వద్ద నవంబర్ 16వ తేదీ రాత్రి జరిగిన ఘర్షణలో అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన తెల్లం రవి కుమారుడు, కోయ ఆదివాసీ యువకుడు శరత్ కుమార్ మృతిచెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. భద్రాచలంలో ఫుడ్ డెలివరీ రైడర్‌గా పనిచేస్తున్న యువకుడిపై జరిగిన దాడికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి తక్షణ న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఆదివాసీల హక్కులు, రక్షణ కోసం ప్రత్యేక నిబంధనలు అమలులో ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చట్టాలను, నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమ వ్యాపార సముదాయాలు, లాడ్జీల నిర్మాణాలు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించడమే కాకుండా, చివరకు ఆదివాసీల నేలపైనే వారిపై దాడులు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ ఆదివాసీలపై దాడులకు తెగబడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్ర డీజీపీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు జారీ చేసి సమగ్ర నివేదికలు తెప్పించుకోవాలని కోరారు. ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు సీసీటీవీ దృశ్యాలు, పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలు తారుమారు కాకుండా భద్రపరచాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధనల ప్రకారం వర్తించే కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అనుమతులు లేని లాడ్జీలను గుర్తించి సీజ్ చేయాలని, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. మృతుడి కుటుంబానికి తక్షణమే తగిన ఎక్స్‌గ్రేషియా పరిహారం అందించి, కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, ప్రాణరక్షణ కోసం యావత్ ఆదివాసీ సమాజం ఐక్యంగా ముందుకు రావాలని కుంజా శ్రీను, సొందె మల్లుదొర పిలుపునిచ్చారు.

కన్నీటి సంద్రంలో చెన్నారెడ్డిపల్లె.. మట్టి మనిషి సిద్దు వెంకటరెడ్డి ఇకలేరు!

పోరుమామిళ్ల నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల చెన్నారెడ్డిపల్లె గ్రామం లో తీవ్ర జ్వరంతో తుదిశ్వాస విడిచిన 56 ఏళ్ల రైతు, టీడీపీ సీనియర్ నేత రెండు దశాబ్దాలుగా పార్టీ జెండా మోసిన నికార్సయిన కార్యకర్త ముగ్గురు బిడ్డలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన ఆదర్శ తండ్రి కడసారి చూపు కోసం తరలివచ్చిన గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు చెన్నారెడ్డిపల్లె కష్టాన్ని నమ్ముకుని భూమితో మమేకమై బతికిన ఒక నికార్సయిన రైతు, ఇరవై ఏళ్లుగా ఒకే పార్టీ జెండాను భుజాన మోసిన ఒక నిబద్ధత గల నాయకుడు, ముగ్గురు బిడ్డలను సమాజంలో ప్రయోజకులను చేసిన ఒక ఆదర్శ తండ్రి.. తీవ్ర జ్వరం రూపంలో వచ్చిన మృత్యువు ముందు ఓడిపోయారు. చెన్నారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సిద్దు వెంకటరెడ్డి (56) ఆకస్మిక మరణం ఆ కుటుంబానికే కాదు, యావత్ గ్రామానికి తీరని శోకాన్ని మిగిల్చింది. ఆయన మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మట్టిని నమ్ముకున్న జీవితం.. నిస్వార్థ రాజకీయం:
వ్యవసాయమే ప్రాణంగా బతికిన వెంకటరెడ్డి, ఎండనక వాననక పొలం పనుల్లో నిమగ్నమయ్యేవారు. సామాన్య రైతుగా జీవనం సాగిస్తూనే, గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండేవారు. గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, గ్రామ స్థాయి నేతగా చురుకైన పాత్ర పోషించారు. పదవుల కోసం కాకుండా, సిద్ధాంతాలకు కట్టుబడి రెండు దశాబ్దాల పాటు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో అందరితో ఎంతో ఆప్యాయంగా, తలలో నాలుకలా మెలిగేవారు. ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే వెంకటరెడ్డి ఇక లేరన్న నిజాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.

బిడ్డలను ప్రయోజకులను చేసిన ఆదర్శ తండ్రి:
తాను కష్టపడుతూనే తన ముగ్గురు కుమారులను సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో నిలబెట్టారు వెంకటరెడ్డి. ఆయన పెంపకంలో ఎదిగిన ముగ్గురు కుమారులు వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు: పెద్ద కుమారుడు సిద్దు గురువిరెడ్డి (47): తండ్రికి చేదోడువాదోడుగా ఉంటూ, కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.రెండో కుమారుడు సిద్దు భాస్కర్ రెడ్డి (40): ప్రస్తుతం చెన్నారెడ్డిపల్లె రేషన్ డీలర్‌గా పనిచేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు సేవలందిస్తున్నారు. తండ్రి బాటలోనే అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామస్థులకు సుపరిచితులయ్యారు.
మూడో కుమారుడు (38): తండ్రి కష్టాన్ని చూసి పెరిగిన చిన్న కుమారుడు, పట్టుదలతో చదివి పోలీసు శాఖలో ఉద్యోగం సాధించారు. విధినిర్వహణలో తన ప్రతిభను చాటుకుంటూ, ఐదేళ్ల క్రితం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు పర్సనల్ గన్‌మెన్‌గా గ్రావతీంశీఖుశ్రీ +బఅఖుఅ) అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించే స్థాయికి ఎదిగారు. తండ్రి ఒక పార్టీలో కొనసాగుతున్నా, కుమారుడు తన వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం విశేషం.





కన్నీరుమున్నీరవుతున్న కుటుంబం:
పిల్లలందరూ స్థిరపడి, వారి ఎదుగుదలను చూసి ఆనందంగా గడపాల్సిన సమయంలో, తీవ్ర జ్వరం రూపంలో మృత్యువు వెంకటరెడ్డిని కబళించింది. గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. కళ్లముందే తండ్రి విగతజీవిగా మారడంతో రేషన్ డీలర్ భాస్కర్ రెడ్డి, గురువిరెడ్డి, చిన్న కుమారుడు కన్నీరుమున్నీరవుతున్నారు. వారిని ఓదార్చడం బంధువులు, సన్నిహితుల తరం కావడం లేదు.

నివాళుల వెల్లువ:
వెంకటరెడ్డి మరణవార్త తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు భారీ సంఖ్యలో చెన్నారెడ్డిపల్లెకు తరలివచ్చారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక మంచి మనిషిని, నిబద్ధత గల నాయకుడిని కోల్పోయామని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదినం సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మైదుకూరు పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ రాకెట్ రఫీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని రాకెట్ రఫీ, ఐటీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్వర్ భాష, తెలుగు యువత నాయకుడు నాయిని శ్రీకాంత్ తదితరులు ఆకాంక్షించారు. అనంతరం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నివసిస్తున్న నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ, అన్వర్ భాష, నాయిని శ్రీకాంత్, ఉప్పలపాటి కుమార్, మున్నా, అబ్బాస్, తాసిబ్, శిరీష, మోక్ష, ప్రసాద్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఎజెండాగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం.. తంబా వీధిలో నల్లేరు విశ్వనాథ రెడ్డి విస్తృత పర్యటన!





పోరుమామిళ్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి) పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన శ్రీమతి షేక్ సునీహ గారికి మద్దతు కూడగట్టేందుకు బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో పోరుమామిళ్లలోని తంబా వీధిలో ఆయన విస్తృతంగా పర్యటించి, స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యల ప్రచార కార్యక్రమంలో భాగంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు తంబా వీధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను ఓపికగా విన్న ఆయన, పంచాయతీ పాలనలో ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత ఎంత అవసరమో వివరించారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం మద్దతు కోరిన నేతలు:
ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రె

రంగసముద్రం 7వ వార్డులో ఊపందుకున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

నాగదాసరి తబితకు మద్దతుగా ఇంటింటికీ వెళ్తున్న శ్రేణులు



పోరుమామిళ్ల, నవంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీ 7వ వార్డు ఇది ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి నాగదాసరి తబిత గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రజా సమ స్యలే అజెండాగా ప్రచారం వార్డులోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల దైనందిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను పనిచేస్తానని అభ్యర్థి నాగదాసరి తబిత స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా: తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి ఓటర్ల నుంచి లభిస్తున్న స్పందన ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తున్న తబితకు వార్డు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. పలుచోట్ల మహిళలు, పెద్దలు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అందిన సంక్షేమ పథకాలు, అలాగే వార్డు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ అభ్యర్థిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరుతున్నారు. భారీ మెజారిటీ కోసం శ్రేణుల కృషి ఈ ఎన్నికల్లో నాగదాసరి తబితకు మంచి మెజారిటీ సాధించడమే లక్ష్యంగా వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారు. వార్డు ఓటర్లు తమ అమూల్యమైన ఓటును తబితకు వేసి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి.

సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం..

మాగోడు వినండి..

మావేదన ప్రభుత్వాలు ఆలకించాలి!..

వరరామచంద్రాపురం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని, వి.ఆర్.పురం మండలం, వడ్డిగూడెం గ్రామ పంచాయతీ, బీసీ కాలనీ, వాసులు తీర్మానం చేశారు. వివరాల్లోకి వెళ్తే పోలవరం ప్రాజెక్టులో మునిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, ఆర్&ఆర్ ఇచ్చి ఇంటి నిర్మాణ విలువ కట్టకపోవడంలో అంతర్యం ఏంటని? బి.సి, కాలనీ వాసులు అబ్య అంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వస్తాయి, పోతాయి. ,కానీ మాబతుకులు మాత్రం ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నాయని, ఆవేదన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా మా ఇళ్ల స్ట్రక్చర్ వాల్యుయేషన్ (ఇంటి సర్వే) కోసం అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని, మాగోడు పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. వడ్డిగూడెం, పంచాయతీలో ఓట్లు వేయాలి, వడ్డిగూడెం, ఎం.పి. టి.సి, ఎన్నికల్లో ఓటువేయాలి, పోలవరం ముంపు గ్రామాల విషయంలో మాత్రం, వడ్డి గూడెం పంచాయతీకి, సంబంధం లేదు. ఇదివినడానికి విడ్డురంగా ఉందని,అందుకే గ్రామ పంచాయతీ ఎన్నికల బహిష్కరణ చేస్తున్నామని తెలిపారు.? మాకు ఓట్ల మీద ఆశ లేదు, పదవుల మీద వ్యామోహం అంతకన్నా లేదు, మాకు కావాల్సిందల్లా మా ఇళ్లకు తగిన న్యాయం, మాకు టుంబాల భవిష్యత్తుకు భద్రత మాత్రమేనని వెల్లడించారు. మా సర్వే ఎప్పుడు చేస్తారో స్పష్టమైన తేదీ ప్రకటించి, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయమైన నష్టపరిహారం, అండ్, పునరావాసం, కల్పించాలని ప్రభుత్వాన్ని చేతులు జోడించి వేడుకుంటున్నామని, కన్నీళ్లు పర్యంతం మైయ్యారు.? ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదు, మా కష్టాన్ని ప్రభుత్వానికి గుర్తు చేయడానికే, మా హక్కులను సాధించుకోవడానికే ఈ ఎన్నికల బహిష్కరణ మార్గాన్ని ఎంచుకున్నామని వివరించారు.



లిఖితపూర్వక హామీ వచ్చేవరకు మాపోరాటం ఆగదని, గ్రామపంచాయతీ ఎన్నికల, పోలింగ్‌కు మేము దూరం ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.? మాసమస్య పరిష్కారమే మాకు ముఖ్యం, మాహక్కుల సాధనకై ఈఎన్నికల బహిష్కరణ చేస్తున్నామని పిలుపునిచ్చారు. ఐక్యమత్యమే మహాబలం మని బి.సి,కాలనీ ప్రజలు నిరూపించారు.

ఓటు మీది. భవిష్యత్తు బాపట్లది

పేర్ల సునీల్ కుమార్‌తో పాటు మా ప్యానల్ అభ్యర్థులను గెలిపించండి. కాపు కల్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో అన్నం సతీష్ ప్రభాకర్ విజ్ఞప్తి

బాపట్ల నవంబర్ 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు కులమతాలు, వర్గ విభేదాలు, వ్యక్తిగత ప్రలోభాలకు అతీతంగా ఆలోచించి పట్టణ అభివృద్ధిని కాంక్షించే అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేయాలని అన్నం సతీష్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంపై పూర్తి అవగాహన, ప్రజల సమస్యలపై అనుభవం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ఉన్న పేర్ల సునీల్ కుమార్‌ను చైర్మన్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. కాపు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పేర్ల సునీల్ కుమార్ బాపట్లకు చెందిన వ్యక్తి అని, వ్యాపారపరంగానే కాకుండా ప్రజాసేవలోనూ నిరంతరం ప్రజలతో మమేకమై ఉంటారని సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు. గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసిన అనుభవంతో వార్డుల్లోని సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారని, బాపట్ల పట్టణ పరిస్థితులు, ప్రజల అవసరాలు, అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన 44 వార్డులతో కూడిన బాపట్ల పట్టణ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, అందుకు పేర్ల సునీల్ కుమార్ సరైన అభ్యర్థి అని పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉంటారా? మీ వార్డుకు చెందిన వ్యక్తేనా? వార్డులో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రహదారుల దుస్థితి, వీధి దీపాల సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై అవగాహన ఉందా? వాటిని పరిష్కరించే సామర్థ్యం ఉందా? అనే విషయాలను ప్రతి ఓటరు క్షుణ్ణంగా పరిశీలించాలని సతీష్ ప్రభాకర్ సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చి హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో లేకుండా పోయే వారిని కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉండి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు.



కేవలం వ్యక్తిగత పరిచయాలు, కులం, మతం, వర్గం చూసి ఓటు వేయకుండా ఐదేళ్లపాటు తమ వార్డుకు సేవ చేయగల నాయకుడిని గుర్తించాలని హితవు పలికారు.తమ ప్యానల్ తరఫున పోటీ చేస్తున్న చైర్మన్ అభ్యర్థి పేర్ల సునీల్ కుమార్‌కు కప్పు సాసర్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తమ ప్యానల్‌కు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులను కూడా గుర్తించి గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ అభ్యర్థుల్లో 15 మందికి గ్యాస్ సిలిండర్ గుర్తు, ఒక అభ్యర్థికి ఉంగరం గుర్తు కేటాయించబడిన నేపథ్యంలో ఓటర్లు గుర్తుల విషయంలో ఎలాంటి గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాసేవే లక్ష్యంగా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన తమ ప్యానల్ అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా ప్రజలు మద్దతు ఇవ్వాలని సతీష్ ప్రభాకర్ కోరారు. పట్టణంలో ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. బాపట్ల అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే పట్టణానికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను కేవలం అభ్యర్థుల గెలుపోటములుగా కాకుండా బాపట్ల పట్టణ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలుగా భావించాలని విజ్ఞప్తి చేశారు.కప్పు సాసర్ గుర్తుపై చైర్మన్ అభ్యర్థి పేర్ల సునీల్ కుమార్‌కు, గ్యాస్ సిలిండర్, ఉంగరం గుర్తులపై తమ ప్యానల్ కౌన్సిలర్ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని అన్నం సతీష్ ప్రభాకర్ పట్టణ ప్రజలను కోరారు.

ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి పరిష్కారమే నా లక్ష్యం

హోలహర్వి ప్రజాజ్యోతి న్యూస్ నవంబర్ 21:-గ్రామం అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని కే లక్ష్మి అన్నారు.శనివారం మండలం కేంద్రంలోని చింతకుంట పోలింగ్ క్లస్టర్ ఆర్వో ఎస్ఎండి ఫరుక్ భాషా ,ఏఆర్వో గురు ప్రసాద మేదేహాల్ సర్పంచ్ కే లక్ష్మి,ఉపా సర్పంచ్ గా బలే మల్లికార్జునతో పాటు 8 వార్డు సభ్యులకు డిక్లరేషన్ ఫామ్ అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కే లక్ష్మీ మాట్లాడుతూ ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి,ఆలూరు వైకుంఠం శివప్రసాద్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రజల అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.గ్రామంలో త్రాగునీరు, విద్యుత్ దీపాలు,సిసి రోడ్లు,డ్రైనేజీ పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిసి కెనాల్ హర్ధగేరి ప్రెసిడెంట్ కే హరినాథ్,మాజీ మండల కన్వీనర్ సుధాకర్,బసిరెడ్డి,కే మల్లేష్,గాదిలింగప్ప,వార్డు సభ్యులు రెడ్డి మల్లికార్జున, లక్ష్మీదేవి, కురువనీలావతి, పాపమ్మ,తాలరి హనుమేష్ లోకప్ప అక్షయ్, పాల్గొన్నారు. హోలహర్వి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 15 పంచాయతీలకు నోటిఫికేషన్ విడుదల చేయగా 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు ఎంపీడీవో వరలక్ష్మి తెలిపారు. బేవినహాల్, కామినేహాల్,మేదేహాల్, హర్ధగేరి, గ్రామంలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయిందన్నారు. మిగిలిన 11 పంచాయతీలో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.





హిత చింతక్ అభియాన్ కార్యక్రమం, డోన్

డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 21 నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నందు శనివారం అధ్యక్షుడు మాట్లాడుతూ నవంబర్ 22 నుండి డిసెంబర్ 6 వరకు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 'హితచింతక్ అభియాన్'దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డోన్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, ప్రెస్ మీట్లో తెలిపారు, అభియాన్ ముఖ్య ఉద్దేశాలు సమాజ సంఘటన, దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి కుటుంబాన్ని నేరుగా కలిసి హిందూ సమాజాన్ని ఐక్యం చేయడం.సేవా కార్యక్రమాలు,విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో ఎన్నో నిర్వహిస్తున్న వేలాది సేవా ప్రాజెక్టులను ప్రజలకు వివరించి, మరింత మందిని సేవా కార్యక్రమాలలో భాగస్వాములను చేయడం.ధార్మిక,సామాజిక చైతన్యం: గోరక్షణ, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ విలువల పట్ల యువతలో అవగాహన కల్పించడం,సభ్యత్వ నమోదు,కేవలం 20 రూపాయలు రుసుముతో హితచింతకులుగా నమోదు చేసుకుని ధర్మ రక్షణలో పాలుపంచుకునే అవకాశం



కల్పించడం. (ఈసారి ఆన్‌లైన్ మరియు డిజిటల్ మాధ్యమాల ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకునే సదుపాయం ఉంది).ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఇంటింటికీ వచ్చి కలిసినప్పుడు ప్రజలందరూ స్వచ్ఛందంగా స్పందించి 'హితచింతక్'లుగా చేరాలని, ఈ అభియాన్‌ను విజయవంతం చేయాలని డోన్ విశ్వహిందూ పరిషత్ ప్రకండ కార్యవర్గ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, తిమ్మారెడ్డి, శంకర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీరాములు,కే శ్రీనివాసులు యాదవ్, వెంకటేష్ రెడ్డి, రమేష్ ,వెంకటప్ప, నరసయ్య చారి, కృష్ణయ్య గౌడ్, పవన్, రవి ప్రకాష్,

గౌరీదేవిపేటలో వైఎస్సార్సీపీ సర్పంచ్ అభ్యర్థి పాండ్రు విజయలక్ష్మి విస్తృత ప్రచారం

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థన

ఎటపాక, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ వైఎస్సార్సీపీ సర్పంచ్ అభ్యర్థి పాండ్రు విజయలక్ష్మి గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం గ్రామంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుంటూ తనకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార సమయంలో మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజల ఆదరణ, మద్దతుతో గౌరీదేవిపేటను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని విజయలక్ష్మి పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక



సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

దమ్మనపల్లిలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య ఆసక్తికర ఒప్పందం.. టాస్‌తో అభ్యర్థి ఎంపిక!



పోరుమామిళ్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్లలోని దమ్మనపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవికి నామినేషన్లు వేయడంతో, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు పరస్పర అంగీకారానికి వచ్చారు.జనసేన పార్టీ తరఫున నామినేషన్లు వేసిన రుద్ర ఝాన్సీ, యాసం లక్ష్మీ భవాని.. ఎవరు ముందుగా సర్పంచ్ పదవిలో కొనసాగాలనే విషయాన్ని టాస్ ద్వారా నిర్ణయించుకున్నారు. ఈ టాస్‌లో యాసం లక్ష్మీ భవాని విజయం సాధించారు.దీంతో ఎన్నికల్లో విజయం సాధిస్తే తొలి రెండున్నరేళ్లు యాసం లక్ష్మీ భవాని, ఆ తర్వాత రెండున్నరేళ్లు రుద్ర ఝాన్సీ సర్పంచ్‌గా కొనసాగాలని ఇరువురూ ఒప్పందం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నియోజకవర్గ సేవాదళ్ కమిటీ సభ్యుడు నగిరి రమణయ్య, యాసం శ్రీనివాసులు పాల్గొన్నారు.ఒకే పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు పరస్పర అంగీకారంతో టాస్ ద్వారా నిర్ణయం తీసుకోవడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

గోతలదొడ్డి సర్పంచ్‌గా టీడీపీ అభ్యర్థి చుడి శివకుమార్ ఏకగ్రీవం!

:-గ్రామ ప్రజల మద్దతుతో ఏకగ్రీవ విజయం....

సహకరించిన జిల్లా పరిషత్ చైర్మన్ చుడి ఉలిగయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శివకుమార్



కౌతాళం నవంబర్ 21 ప్రజా జ్యోతి కౌతాళం మండల పరిధిలోని గోతలదొడ్డి గ్రామ టీడీపీ సర్పంచ్ అభ్యర్థి చుడి శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ ప్రజల సహకారం, నాయకులు, కార్యకర్తల మద్దతుతో ఈ ఘనత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచి,పూర్తి సహకారం అందించిన జిల్లా పరిషత్ చైర్మన్ చుడి ఉలిగయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ,ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చుడి శివకుమార్ పేర్కొన్నారు. ఏకగ్రీవ విజయంతో గోతలదొడ్డిలో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

శాంతియుత ఎన్నికలే లక్ష్యం.. గ్రామాల్లో పోలీసుల పల్లె నిద్ర

ప్రజల్లో భరోసా నింపేందుకు గ్రామాల్లోనే రాత్రి బస. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



బాపట్ల నవంబర్ 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ముందస్తు భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోనే రాత్రి బస చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమై స్థానిక పరిస్థితులు, సమస్యలు, ఎన్నికల సమయంలో తలెత్తే అవకాశం ఉన్న సున్నితమైన అంశాలపై ఆరా తీశారు.పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలను సందర్శించిన అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు ఎన్నికల భద్రతపై అవగాహన కల్పించారు. ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు బాపట్ల మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పర్చూరు, చీరాల, వేమూరు నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికల నామినేషన్లతో పాటు బాపట్ల మున్సిపాలిటీ నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించామన్నారు. మూడో దశ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బాపట్ల, రేపల్లె నియోజకవర్గాల్లో నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రజల్లో భరోసా కల్పించడంతో పాటు సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించేందుకు పోలీస్ కవాతులు, గ్రామ సందర్శనలు, ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను ముందుగానే గుర్తించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ కోరారు.

సేవే పరమావధిగా.. నిరంతర దాతృత్వ ప్రస్థానం!

15 ఏళ్లుగా ఆగని అన్నదాన, వస్త్రదాన యజ్ఞం.. పేదల పాలిట పెన్నిధిగా ఎంపీపీ ఓదూరి నాగేశ్వరరావు కుటుంబం!





గొల్లప్రోలు ప్రజా జ్యోతి "మానవ సేవే మాధవ సేవ" అన్న సూక్తిని అక్షరాలా నిజం చేస్తూ, గత పదిహేనేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిరంతర సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు గొల్లప్రోలు మండల పరిషత్ అధ్యక్షులు ఓదూరి నాగేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు. 2011వ సంవత్సరంలో చేబ్రోలు గ్రామంలో మొదలైన వీరి సేవా ప్రస్థానం, నేటికీ ఏమాత్రం చెక్కుచెదరకుండా ఒక మహా యజ్ఞంలా కొనసాగుతుండటం విశేషం.శనివారం చేబ్రోలు గ్రామానికి విచ్చేసిన సుమారు 700 మంది ప్రజలకు, నిరుపేదలకు ఎంపీపీ ఓదూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా, చలి తీవ్రత నుంచి పేదలను రక్షించేందుకు ఆప్యాయతతో దుప్పట్ల పంపిణీ చేపట్టి తమ పెద్దమనసును చాటుకున్నారు. ఆకలితో వచ్చిన వందలాది మందికి కడుపునిండా భోజనం పెట్టి, ఆత్మీయంగా పలకరిస్తూ వారు చేసిన సేవ స్థానికుల హృదయాలను హత్తుకుంది.ఈ సందర్భంగా ఎంపీపీ ఓదూరి నాగేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. "మెగాస్టార్ చిరంజీవి, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మన పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ నిస్వార్థ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మేము ఈ సేవా బాటలో నడుస్తున్నాము. సమాజానికి మా వంతు సహాయం అందించాలనే దృఢ సంకల్పంతో 2011లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము" అని తెలిపారు.

తరతరాలకు ఆదర్శం.. ఓదూరి కుటుంబం

కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని నమ్ముతూ, గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా తమ కుటుంబం ద్వారా ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. నేటి సమాజంలో ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తూ, పేదల ఆశీస్సులే తమకు శ్రీరామరక్ష అని భావిస్తున్న ఓదూరి నాగేశ్వరరావు కుటుంబాన్ని గ్రామస్తులు, అభిమానులు, పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు."సేవే మార్గం... మానవత్వమే లక్ష్యం!" అన్న నినాదాన్ని తమ జీవిత ధ్యేయంగా మార్చుకున్న ఈ కుటుంబానికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఇళ్ల పరిహారం అందక పోవడంతో?.... ఎన్నికల బహిష్కరణ బాటపట్టిన బి.సి.కాలనీ వాసులు!..

వరరామచంద్రాపురం,న వంబర్ 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి) పోలవరం ప్రాజెక్టు ఇళ్ల పరిహారం అందకపోవడంతో అధికారుల తీరు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ వి.ఆర్. పురం, మండల వడ్డి గూడెం, పంచాయతీ, బి.సి. కాలనీకి చెందిన మెజారిటీ ప్రజలు పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఏరు పేనా లేకపోవడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాలనీ వాసులు స్పష్టం చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో తమ నివాసాలు పక్కగ్రామ పరిధిలో ఉన్నట్లు నమోదు కావడంతో, తమకు ఇళ్ల పరిహారం మంజూరు చేయకుండా అధికారులు అన్యాయం చేశారని వారు ఆరోపిస్తున్నారు. వాస్తవంగా తాము బి.సి. కాలనీ లోనే నివసిస్తున్నప్పటికీ, రికార్డుల్లో ఉన్నసాంకేతిక సమస్యను సాకుగా చూపించి పరిహారం నిలిపి వేయడం ఎంత వరకు సమంజ సమని ప్రశ్నిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు, ఆస్తులు కోల్పోతున్న కుటుంబాలకు పరిహారం అందించాల్సిన అధికారులు, తమ విషయంలో మాత్రం ఏళ్ల తరబడి కాలయాపన చేస్తున్నారని మండి పడుతున్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలు మార్లు విన్నవించినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు తమ సమస్యల పరిష్కారంలో మాత్రం చొరవ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలు వైనదని తెలిసినా, తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బహిష్కరణకు సిద్ధ మయ్యామని కాలనీ వాసులు చెబుతున్నారు. తమ ఇళ్ల పరిహారం విషయంలో రెవెన్యూ రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల లోపు తమ సమస్య పై అధికారులు స్పందించి, పరిహారం మంజూరు పై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బి.సి,కాలనీ వాసుల సమస్యను పరిష్కరిస్తారా? లేక వారి ఎన్నికల బహిష్కరణ నిర్ణయం యథాతథంగా కొనసాగుతుందా? తమ సమస్య పరిష్కారమయ్యే వరకు ఎన్ని కల బహిష్కరణ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, బి.సి ,కాలనీ ప్రజలు స్పష్టం చేశారు. ఏది ఏమైనా అధికారుల స్పందన, రాజకీయ నాయకుల నిట్టూర్పు ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి?



పట్టణ పరిశుభ్రతకు మున్సిపల్ అధికారుల ప్రత్యేక చొరవ

ప్రధాన కూడళ్లలో తడి, పొడి చెత్త బుట్టల ఏర్పాటు



గొల్లప్రోలు ప్రజా జ్యోతి గొల్లప్రోలు పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ దివిజా సంపతి, శానిటరీ ఇన్స్పెక్టర్ రఘు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వేసేందుకు ప్రత్యేక చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు.పట్టణంలో వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు కోరారు.

ఈ సందర్భంగా కమిషనర్ దివిజా సంపతి మాట్లాడుతూ...

"గొల్లప్రోలును ఆదర్శవంతమైన స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ప్రజల సహకారం ఎంతో అవసరం. తడి చెత్త కోసం ఏర్పాటు చేసిన ఆకుపచ్చ రంగు బుట్టలను, పొడి చెత్త కోసం ఏర్పాటు చేసిన నీలం రంగు బుట్టలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. వ్యర్థాలను ఇంటి నుంచే వేరు చేసి అందించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పర్యాటకుల భద్రతే లక్ష్యం సెల్ఫీ మోజులో ప్రాణాలకు తెగించొద్దు

పర్యాటక ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ

డి.ఎస్.పి కె ఉదయపావని ఐపీఎస్



చింతూరు నవంబర్ 21 ప్రజాజ్యోతి చింతూరు పోలీస్ సర్కిల్లోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోల్లూరు జలపాతాలు సోకులేరు వ్యూ పాయింట్ తదితర పర్యాటక ప్రాంతాలను చింతూరు ఎస్ డి పి ఓ కె. ఉదయపావని, సి ఐ సీహెచ్. గోపాలకృష్ణ,యస్ ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం విహారయాత్రలకు వచ్చిన పర్యాటకులతో మాట్లాడి పలు భద్రతా సూచనలు చేశారు. జలపాతాలు, వాగులు, నదులు, వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహాల్లోకి దిగడం, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లడం, సెల్ఫీలు తీసుకునే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.పర్యాటకులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటిస్తూ తమ విహారయాత్రను సురక్షితంగా, ఆనందంగా గడపాలని కోరారు. పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం ఎస్సై తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

వైసీపీకి భారీ షాక్

- టీడీపీలోకి మాజీ కౌన్సిలర్ దంపతులు, ప్రముఖ పారిశ్రామికవేత్త
- ఎమ్మెల్యే కూన రవికుమార్ సమక్షంలో టీడీపీ తీర్థం





అమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ : ఆమదాలవలస పట్టణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ మామిడి శ్రీనివాస్ దంపతులతో పాటు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రాజా పంతులు రాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ సమక్షంలో వీరంతా టీడీపీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. వైసీపీని వీడి కీలక నేతలు టీడీపీలో చేరడం పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మామిడి శ్రీనివాస్ రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఆయన సతీమణి ఒకసారి కౌన్సిలర్‌గా పనిచేస్తూ ప్రజలకు సేవలందించారు. పట్టణ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవంతో పాటు తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మామిడి శ్రీనివాస్ దంపతులు పార్టీ మారడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వీరితో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త రాజా పంతులు రాజు కూడా టీడీపీలో చేరడం పార్టీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తించింది.ముఖ్యంగా గేటు, బొడ్డేపల్లిపేట వార్డుల్లో వీరికి ఉన్న పరిచయాలు, ప్రజా సంబంధాలు కూటమి పార్టీలకు మరింత రాజకీయ బలాన్ని చేకూర్చనున్నాయని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు.పట్టణంలో పార్టీ విస్తరణకు, రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత పట్టు సాధించేందుకు ఈ చేరికలు దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ నూతనంగా పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గొల్లప్రోలులో కడారి శకం మొదలు.. 23న మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం!

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూటమి శ్రేణులు, పట్టణ ప్రజలకు పిలుపు



గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా కడారి తమ్మయ్యనాయుడు ఈ నెల 23వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న తన ప్రమాణ స్వీకారోత్సవానికి కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా తమ్మయ్యనాయుడు మాట్లాడుతూ.. గొల్లప్రోలు మున్సిపాలిటీ లో ఏకంగా 80 శాతం ఓటు షేర్‌తో తనకు చారిత్రక విజయాన్ని అందించిన ఓటర్లకు, అహర్నిశలు కృషి చేసిన కూటమి నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై అపారమైన నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు, సోమవారం ఉదయం తన స్వగృహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకకు కూటమి శ్రేణులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కడారి తమ్మయ్యనాయుడు విజ్ఞప్తి చేశారు.

నూతన ఎరువుల విక్రయ విధానం పై అవగాహన, శిక్షణా కార్యక్రమం



చింతూరు నవంబర్ 21 ప్రజాజ్యోతి రాష్ట్రంలో రైతులకు ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నూతన ఎరువుల విక్రయ విధానం' పై చింతూరు మండలంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన,శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వ్యవసాయాధికారి ఎస్.జె.వి. రామమోహనరావు ఆదేశాల మేరకు, మండల వ్యవసాయాధికారి శ్రీమతి రత్న ప్రభ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఎరువుల డీలర్లు, సొసైటీ ప్రతినిధులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. నూతన విధానంలో ఎరువుల కొనుగోలు ప్రక్రియ పై అధికారులు నూతన విధానం పనిచేసే తీరును వివరించారు.యాప్‌లో లాగిన్ అయిన తర్వాత రైతులు ముందుగా తమ స్మార్ట్ ఫోన్‌లోని యఫ్ ఎఫ్ ఎస్ యాప్ లో ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. వివరాల పరిశీలన లాగిన్ అయిన వెంటనే రైతు యొక్క భూమి వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయన్నారు. వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత ముందుకు వెళ్ళాలన్నారు.ముందస్తు బుకింగ్, క్యూ ఆర్ కోడ్ రైతులు తమకు అవసరమైన ఎరువులను, తమకు నచ్చిన, ఎరువులు అందుబాటులో ఉన్న షాపు నుండి ముందుగానే బుక్ చేసుకోవచ్చన్నారు.బుకింగ్ పూర్తయిన వెంటనే ఒక క్యూ ఆర్ కోడ్ జనరేట్ అవుతుందని. కొనుగోలు గడువు క్యూ ఆర్ కోడ్ 48 గంటల పాటు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుందన్నారు. ఆ గడువు లోపు సంబంధిత షాపునకు వెళ్లి ఆ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయించి ఎరువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

స్మార్ట్ ఫోన్ లేని రైతుల కోసం ప్రత్యేక 'హెల్ప్ డెస్క్'లు:

ఈ నూతన విధానంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు, సాంకేతిక ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రతి ఎరువుల షాపు వద్ద మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది వద్ద ప్రత్యేకంగా 'హెల్ప్ డెస్క్' లను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీమతి రత్న ప్రభ తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఈ హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి, సిబ్బంది సహాయంతో ఎరువులను సులభంగా బుక్ చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

మత్స్యావతారంలో ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారి దివ్యదర్శనం.



ఆలమూరు, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):సప్త జనార్దన క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారి ఆలయంలో క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మత్స్యావతార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా సుమారు 2,700 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులకు దర్శనం, అన్నప్రసాద స్వీకరణ సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్రకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టారు.

రంగసముద్రం 13వ వార్డు ఎన్నికల బరిలో షాహిదా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృత ప్రచారం



రంగసముద్రం: స్థానిక ఎన్నికల నేపథ్యంలో రంగసముద్రం 13వ వార్డు రాజకీయాలు వేడెక్కాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున చందు భాయ్ గారి షాహిదా గారు 13వ వార్డు అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిం చాయి. "జనసేవే మా లక్ష్యం..." అనే ప్రధాన నినాదంతో ఆమె ప్రజల ముందుకు వెళ్తున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రచార పోస్టర్లలో పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో షాహిదా గారికి కేటాయించిన 'గౌన్ గుర్తు'కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రంగసముద్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ అమూల్యమైన ఓటును గౌన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా, వార్డు పరిధిలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

కింతలి సర్పంచ్ అభ్యర్థిగా కూటికుప్పల ధనలక్ష్మి

– గ్రామాభివృద్ధే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
– ఒక్క అవకాశం కల్పించండి.. బాధ్యతతో సేవ చేస్తా : ధనలక్ష్మి





పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో కూటికుప్పల ధనలక్ష్మి ఎన్నికల బరిలో నిలిచారు.పొందూరు మండలం కింతలి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఆమె గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు.ధనలక్ష్మి భర్త కూటికుప్పల వెంకట అప్పలనాయుడు గతంలో పొందూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారు.ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న సత్సంబంధాలు, గ్రామ పరిస్థితులపై అవగాహన ధనలక్ష్మికి తోడ్పాటుగా నిలుస్తున్నాయి.కుటుంబానికి ఉన్న రాజకీయ పరిచయాలను ప్రజాసేవకు ఉపయోగిస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఆమె ముందుకు సాగుతున్నారు.మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం గ్రామంలో రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ధనలక్ష్మి ప్రజల ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి గ్రామంలో ఏ కుటుంబానికీ సమస్య వచ్చినప్పుడు పంచాయతీ పాలకవర్గం అందుబాటులో ఉంటానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సహకరించడం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తానని పేర్కొన్నారు. యువత, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం గ్రామంలోని యువతకు క్రీడలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, మహిళలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించడం, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం వంటి అంశాలపైనా దృష్టి సారిస్తానన్నారు.. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నదే తన అభిమతమని వెల్లడించారు.తనకు ఒక అవకాశం కల్పించి సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం ఇవ్వాలని, ప్రజల ఆశీర్వాదం మరియు మద్దతుతో గ్రామాభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు

ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ పూర్తి చేసేందుకు సువర్ణావకాశం

నవంబర్ 30 లోపు దరఖాస్తులకు గడువు
కౌతాళం మండల విద్యాధికారులు రామాంజనేయులు, శోభారాణి ప్రకటన





కౌతాళం నవంబర్ 21 ప్రజాజ్యోతి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏ పీ ఓ ఎస్ ఎస్) 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి (ఎస్ ఎస్ సి), ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని కౌతాళం మండల విద్యాధికారులు రామాంజనేయులు (ఎంఈఓ 1), శోభారాణి (ఎంఈఓ 2) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపేసిన వారు, రెగ్యులర్ పాఠశాలలకు వెళ్లలేని వారు మరియు ఉద్యోగం చేస్తూ విద్యను కొనసాగించాలనుకునే మండల పరిధిలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల నవంబర్ 30, 2026 వరకు ఆఫ్‌లైన్ ద్వారా కౌతాళం ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వార్షిక పరీక్షలు 2027 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో నిర్వహిస్తారు. పదో తరగతి ప్రవేశాలకు కనీసం 14 ఏళ్లు నిండి ఉండాలి. ఇంటర్మీడియట్ ప్రవేశాలకు 15 ఏళ్లు నిండి, గుర్తింపు పొందిన బోర్డు నుండి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. గతంలో 10వ తరగతి లేదా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు, ఆదివారాల్లో తరగతులు నిర్వహిస్తారు. ఈ సర్టిఫికెట్లు ఉన్నత చదువులకు, ప్రభుత్వ ఉద్యోగాలకు పూర్తిగా చెల్లుబాటు అవుతాయి. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, జనన/కుల ధ్రువీకరణ పత్రాలు, గత పాఠశాల టీసీ (టీసీ) మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో మండలంలోని ఈ క్రింది తెలిపిన కేంద్రాలలో చేరవచ్చని తెలిపారు.

1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌతాళం

2.ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఇంటర్ కాలేజ్), కౌతాళం

3.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎరిగేరి

కాకినాడ మేయర్ పీఠంపై వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడం ఖాయం!

నగరాభివృద్ధి కోసం కాద సత్యశ్రీ గారిని భారీ మెజార్టీతో గెలిపించండి: మాజీ ఎంపీ వంగా గీత పిలుపు



కాకినాడ ప్రజా జ్యోతి కాకినాడ నగర అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ ఫలాలు నిరంతరాయంగా అందాలన్నా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆదరించాలని, ముఖ్యంగా మేయర్ అభ్యర్థి కాద సత్యశ్రీ కనీవినీ ఎరుగని రీతిలో భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత నగర ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్సీపీ కాకినాడ మేయర్ అభ్యర్థి కాద సత్యశ్రీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకట రమణ దంపతులు శనివారం మాజీ ఎంపీ వంగా గీతను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరంలోని తాజా రాజకీయ పరిణామాలు, డివిజన్ల వారీగా ప్రచార వ్యూహాలు మరియు ప్రజల స్పందనపై వారు సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాధ్ మీడియాతో మాట్లాడుతూ కాద కుటుంబం అందిస్తున్న సేవలను కొనియాడారు.“గత మూడు దశాబ్దాలుగా వైద్య వృత్తి ద్వారానే కాకుండా, అనేక సామాజిక, ధార్మిక మరియు సేవా కార్యక్రమాల ద్వారా కాకినాడ నగర ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న కాద కుటుంబం నేడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ఎంతో ఆనందదాయకం. ప్రజాసేవే పరమావధిగా భావించే ఇలాంటి ఉన్నతమైన, విద్యావంతులైన కుటుంబం వైఎస్సార్సీపీ తరపున మేయర్ బరిలో నిలవడం మన నగరానికి దక్కిన అదృష్టం.” అన్ని

ఎన్నికల గెలుపు అవకాశాలపై అమె ధీమా వ్యక్తం చేస్తూ..

“ప్రస్తుతం నగరంలో ఏ డివిజన్‌కు వెళ్లినా వైఎస్సార్సీపీకి ప్రజల నుండి అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. ఎలాంటి స్వార్థం లేకుండా దశాబ్దాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన డాక్టర్ కుటుంబానికి నగర వాసులంతా స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి, కాకినాడ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం నూటికి నూరు శాతం ఖాయం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేసే మన పార్టీకి ఓటు వేసి, కాద సత్యశ్రీ ని చారిత్రాత్మక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ పేరుపేరునా కోరుతున్నాను” అని పిలుపునిచ్చారు

ప్రభుత్వ భీమా ప్రయోజనంపై అవగాహన.. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సీ.ఎఫ్.ఎల్ కౌన్సిలర్లు!



సాలూరు: ప్రజా జ్యోతి ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు మరో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో సహకరించారు.సాలూరుకు చెందిన పైల గంగరాజు (39) రెండు నెలల క్రితం జొన్నాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో సభ్యుడిగా ఉండటంతో, పథకం నిబంధనల ప్రకారం ఆయన భార్య పైల దేవికి రూ. 2 లక్షల బీమా పరిహారం మంజూరైంది. ఈ నేపథ్యంలో సాలూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి. ఝాన్సీ బాధితురాలికి బీమా చెక్కును అందజేశారు. ఈ ప్రక్రియలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు శ్రావణ్ కుమార్, భవానీ శంకర్, మాధవరావు చొరవ తీసుకున్నారు. బీమా క్లెయిమ్‌కు సంబంధించిన వివరాలను తెలియజేసి, అవసరమైన పత్రాల సమర్పణలో కుటుంబానికి మార్గనిర్దేశం చేశారు.బీమా పరిహారం అందడంతో బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక ఊరట లభించింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బ్యాంకు మేనేజర్, సిబ్బందికి, సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంజనేయులు, ప్రోగ్రామ్ మేనేజర్ అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బీమా పథకాలపై గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బ్రహ్మంగారి మఠం లో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన



బ్రహ్మంగారిమఠం – ప్రజాజ్యోతి నవంబర్ 21 మండల కేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్. బి.ఐ) సూనలకు అనుగుణంగా సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ ఆధ్వర్యంలో లో శనివారం ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ ముండ్లపాటి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలు బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం పిన్, ఓటీపీ, ఆధార్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, లోన్ యాప్ లు, ఆన్ లైన్ లో డబ్బులు రెట్టింపు అవుతాయనే మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం, ఫేక్ కాల్స్, ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా జరిగే మోసాల గురించి వివరించారు. ఏదైనా అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలని, సైబర్ పోలీస్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. బ్యాంక్ ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే బ్యాంకును సంప్రదించి సి ఎం ఎస్. ఆర్బిఐ. ఓ ఆర్ జి. ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చని సూచించారు.అలాగే పొదుపు, బడ్జెట్, బ్యాంక్ ఖాతా, ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానికులు, పలువురు పాల్గొన్నారు.

బేతంచెర్లలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల జోరు

తొలిరోజే 59 సర్పంచ్, 149 వార్డు సభ్యుల నామినేషన్లు
కొలుములపల్లె, ఆర్ఎస్ రంగాపురంలో పలుపురి నామినేషన్లు





బేతంచెర్ల:నవంబర్ 21,(ప్రజా జ్యోతి) బేతంచెర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజే ఉత్సాహంగా ప్రారంభమైంది. మండల పరిధిలోని 19 గ్రామపంచాయతీలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఆరు నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా కొనసాగింది.మండలంలో మొత్తం 19 సర్పంచ్ స్థానాలు, 194 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా, తొలిరోజు సర్పంచ్ పదవులకు 59 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 149 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో ఫజల్ రహిమాన్ తెలిపారు.కొలుములపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఉన్నం గౌరీలత, ఉన్నం ప్రవళిక, పోలూరు సులోచనమ్మ నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా ఆర్ఎస్ రంగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా కుమ్మరి లక్ష్మి, కమలపాటి మంజుల, ఆకుల వీరమ్మ, కమలపాటి రామేశ్వరమ్మ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.తొలిరోజే పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, వారి అనుచరుల సందడి కనిపించింది. అన్ని కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు ఎంపీడీవో ఫజల్ రహిమాన్ వెల్లడించారు.

భిక్షాటన నుంచి 28 మంది బాలలకు విముక్తి

మద్దిలేటి స్వామి దేవస్థానంలో ప్రత్యేక తనిఖీలు..

బాలలకు పునరావాసం, విద్య అందించేందుకు చర్యలు

బేతంచెర్ల:నవంబర్21,(ప్రజా జ్యోతి) బాలల భవిష్యత్తును చీకటిమయం చేస్తున్న భిక్షాటనకు అడ్డుకట్ట వేసి, వారిని విద్యాబాట పట్టించడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో ని శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలల సహాయవాణి, కార్మిక శాఖ, దేవస్థానం అధికారులు సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో దేవస్థాన పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న 28 మంది బాలలను గుర్తించి రక్షించారు.రక్షించిన బాలలను నిబంధనల ప్రకారం బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరుపరిచి, వారి కుటుంబ నేపథ్యం, ప్రస్తుత పరిస్థితులు, భద్రత, భవిష్యత్తు పునరావాసంపై అధికారులు విచారణ చేపట్టారు. బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ దేవస్థాన ప్రాంగణంలోనే బాలల సంక్షేమ సమితి ప్రత్యేక విచారణ సమావేశం నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి అధ్యక్షుడు దండే వెంకట నరేష్, సభ్యులు ఇండ్ల విజయకుమారి, అమర్నాథ్ బాబు ప్రత్యేక చొరవ చూపారు. రక్షించిన చిన్నారుల పరిస్థితులను స్వయంగా పరిశీలించి, వారి సంక్షేమం, భద్రతకు సంబంధించి అవసరమైన నిర్ణయాలు తీసుకున్నారు. భిక్షాటన నుంచి విముక్తి కల్పించడంతోపాటు, చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న బాలల రక్షణ కోసం జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలల సహాయవాణి, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలలకు ఎలాంటి సమస్య ఎదురైనా బాలల సహాయవాణి 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ.. దేవాలయానికి వచ్చే భక్తులు చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యతను గుర్తించాలని అన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా దేవస్థాన పరిసరాల్లో భిక్షాటన చేయడం, వారిని భిక్షాటనకు ప్రోత్సహించడం వంటి చర్యలను దేవస్థానం సహించబోదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటామని హెచ్చరించారు. భిక్షాటనకు చేయూత కాదు.. బాలల భవిష్యత్తుకు బాసట కావాలి అనే సందేశంతో భక్తులు వ్యవహరించాలని ఆయన కోరారు. చిన్నారులకు డబ్బులు ఇచ్చి భిక్షాటనను ప్రోత్సహించకుండా, అలాంటి పరిస్థితులు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యం, నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంరక్షణ అధికారి దర్గయ్య, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది, బాలల సహాయవాణి సిబ్బంది, రెడ్స్ సంస్థ ప్రతినిధులు, దేవస్థాన సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.బాల్యం భిక్షాటనలో కాదు.. బడిబాటలో వికసించాలి. ప్రతి చిన్నారికి విద్య, భద్రత, ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే సంకల్పంతో చేపట్టామని తెలిపారు.



గ్రామాభివృద్ధే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం!

18 ఏళ్ల సర్పంచ్ పాలనతో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు..

అదే బాటలో ఎం.సి. మహబూబ్ బాషా అడుగులు

ప్రజా జ్యోతి నందికొట్కూరు: నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎం.సి. మహబూబ్ బాషా సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. రాజకీయ వారసత్వంతో పాటు ప్రజలతో ఉన్న అనుబంధం, సామాజిక సేవను తన బలంగా చేసుకుని గ్రామ ప్రజల ముందుకు వస్తున్నారు.గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ బుడగ జంగాల కాలనీల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతానని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

విద్యాభివృద్ధికి ఆరు సెంట్ల స్థలం విరాళం..

గ్రామంలో విద్యాభివృద్ధికి తనవంతు సహకారంగా ఆరు సెంట్ల స్థలాన్ని పాఠశాల కోసం విరాళంగా అందించినట్లు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత తెలుగు, ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నానని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంలో తనవంతు కృషి చేశానని వివరించారు.



18 ఏళ్ల సర్పంచ్ పాలన.. కుటుంబానికి సేవా నేపథ్యం!

మహబూబ్ బాషా కుటుంబానికి గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో తన ముత్తాత పెద్ద అల్లబకాష్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై సుమారు 18 సంవత్సరాల పాటు గ్రామానికి సేవలందించారు. అనంతరం తన తండ్రి ఎం. ఇస్మాయిల్ వార్డు సభ్యుడిగా, మండల కో-ఆప్షన్ సభ్యుడిగా ప్రజలకు సేవ చేశారు. అదే కుటుంబ సేవా వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు ఎం.సి. మహబూబ్ బాషా సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు.గ్రామంలో ఏ సమస్య తలెత్తినా ప్రజలకు అందుబాటులో ఉంటూ, పాత్రికేయుడిగా కూడా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని లక్ష్మాపురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే తన సంకల్పమని పేర్కొన్నారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం కల్పించి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఎం.సి. మహబూబ్ బాషా విజ్ఞప్తి చేశారు.



బాపట్ల అభివృద్ధికి సుధీర్ బాబు లాంటి నాయకత్వం అవసరం

వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్ బాబును గెలిపించండి. ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి

చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల సమగ్ర అభివృద్ధిజరుగుతుంది

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పిలుపు

బాపట్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఈ నెల 26 తేదీన జరగనున్న బాపట్ల మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్ బాబును ప్రజలు ఆదరించి గెలిపించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుధీర్ బాబుతో కలిసి బాపట్ల పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థిస్తూ పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాగిత సుధీర్ బాబు కార్యకర్త స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని కోన రఘుపతి పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలు, సమస్యలను తెలుసుకుంటూ సాధ్యమైనంత సహాయం అందించిన నాయకుడని కొనియాడారు. బాపట్ల పట్టణంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. అలాంటి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం బాపట్లకు అవసరమని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థితో పాటు వైఎస్సార్‌సీపీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను కూడా ప్రజలు గెలిపించాలని కోరారు. అన్ని వార్డుల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.బాపట్ల పట్టణ అభివృద్ధి కేవలం ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండే పాలన అందించడమే తమ లక్ష్యమని కోన రఘుపతి పేర్కొన్నారు. చైర్మన్‌తో పాటు అన్ని వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధిస్తే అభివృద్ధి పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి కాగిత సుధీర్ బాబుతో పాటు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



గొల్లప్రోలు మండలంలో పంచాయతీ ఎన్నికల వేడి: బరిలో 57 మంది సర్పంచ్, 372 మంది వార్డు సభ్యులు



గొల్లప్రోలు ప్రజా జ్యోతి గొల్లప్రోలు మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలు–2026 కు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శనివారం ముగిసింది. స్క్రూటినీ అనంతరం మండల వ్యాప్తంగా మొత్తం 57 మంది సర్పంచ్ అభ్యర్థులు, 372 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు గొల్లప్రోలు ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాల వారీగా బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు లోకి వెళితే

చెందుర్తి: సర్పంచ్ – 07, వార్డు సభ్యులు – 32
ఎ.కె. మల్లవరం: సర్పంచ్ – 08, వార్డు సభ్యులు – 41
ఎ.పి. మల్లవరం: సర్పంచ్ – 03, వార్డు సభ్యులు – 12
ఎ. విజయనగరం: సర్పంచ్ – 04, వార్డు సభ్యులు – 25
చిన్నజగ్గంపేట: సర్పంచ్ – 08, వార్డు సభ్యులు – 26
చేబ్రోలు: సర్పంచ్ – 06, వార్డు సభ్యులు – 43
దుర్గాడ: సర్పంచ్ – 05, వార్డు సభ్యులు – 42
కొడవలి: సర్పంచ్ – 08, వార్డు సభ్యులు – 46
తాటిపర్తి: సర్పంచ్ – 03, వార్డు సభ్యులు – 56
వన్నెపూడి: సర్పంచ్ – 05, వార్డు సభ్యులు – 49

ఆయా గ్రామాల వారీగా అర్హత సాధించిన అభ్యర్థుల తుది జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులలో ప్రజల సమాచారార్థం ప్రదర్శించినట్లు అధికారులు పేర్కొన్నారు.

బాపట్ల వార్డులో మంత్రి పార్థసారథి ఎన్నికల ప్రచారం

ప్రజలతో మమేకమైన మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్



బాపట్ల నవంబర్ 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 36వ వార్డులో కూటమి నేతలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్ ప్రచారంలో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంకాల సునీతతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, వార్డులో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రజలతో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన పౌర సదుపాయాలు కల్పించడం, పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడమే కూటమి లక్ష్యమని నేతలు వివరించారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్‌తో పాటు 36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంకాల సునీతకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ప్రజల నుంచి లభించిన స్పందన కూటమి అభ్యర్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోనియా గాంధీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



గుంతకల్లు నవంబర్ 21 (ప్రజాజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనల మేరకు వారి సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి 4వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ నగర డోన ప్రమీలమ్మ మరియు వార్డు ఇన్చార్జి నగర డోనా రవికుమార్ తో కలిసి గతంలో పట్టణంలో ని 4వ వార్డ్ లో గల సోనియా గాంధీ కాలనీలో గుమ్మనూరు నారాయణ స్వామి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోనియా గాంధీ కాలనీ, మైనార్టీ కాలనీ ప్రజలు కాలనీలో మాకి కరెంటు స్తంభాలు మరియు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గుమ్మనూరు నారాయణ స్వామికి విన్నవించారు. కావాలని ప్రజల విన్నపం మేరకు గుమ్మనూరు నారాయణ స్వామి ఏపీ ఎస్ పి డి సి ఎల్ గుంతకల్లు ఏడి నాగేంద్ర కుమార్ మరియు డి వన్ ఏఈ ప్రసన్న కుమార్ తో మాట్లాడి లైన్ మన్ రామాంజనేయులుతో అంచనా వేసి కాలనీకి కావలసిన విద్యుత్ స్తంభాలను 21. 11. 2026 తేదీన ఏర్పాటు జరిగింది. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో సోనియా గాంధీ కాలనీలోని మైనార్టీ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి మరియు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిడిపి ఇన్చార్జి నగర డోన రవికుమార్, చింతకుంట శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 418 జయంతి మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి నవంబర్ 21 మండల కేంద్రంలోని శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి 418వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని కందిమల్ల యపల్లె (బ్రహ్మంగారిమఠం)లో వేడుకలు ఘనంగా జరి గాయి. మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి, వారి ధర్మపత్ని ఉమాదేవి, వారి తమ్ముడు దత్తాత్రేయ స్వామి, వారి ధర్మపత్ని రాధ మరియు మఠం మేనేజర్ పి.పి.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో 418 కలశాలతో మఠం పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం ఉద్యానవనంలో (పార్క్) కొలువై ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి శిలామూర్తికి వేదమంత్రోచ్ఛారణల మధ్య విశేష క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిష్యులు,భక్తులు, మహిళలు మఠం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోచ జయమ్మ అలియాస్ విజయ నామినేషన్ దాఖలు



ప్రజా జ్యోతి నందికొట్కూరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నందికొట్కూరు మండల వడ్డెమాన్ పరిధిలోని గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. ఈ క్రమంలో పోచ జయమ్మ అలియాస్ విజయ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరికీ అందుబాటులో ఉండేలా సేవలందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

తొలి రోజు ప్రశాంత ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



దువ్వూరు, నవంబరు21 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండలంలో మూడో విడత జరుగుతున్నటువంటి పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసింది. శనివారం దువ్వూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలకు అధికార ప్రతిపక్ష పార్టీలు అరకురగా నామినేషన్లను వేశారు. ఈ పంచాయతీ ఎన్నికల కోసం దువ్వూరు మండలంలో ఐదు క్లస్టర్లను అధికారులు చింతకుంట దువ్వూరు, భీమునిపాడు, కానగూడూరు, చిన్న సింగన పల్లె లుగా ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా సర్పంచ్ కి 34 నామినేషన్లు, వార్డ్ మెంబర్స్ కి 83 నామినేషన్లు దాఖలు అయినట్టు ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు.

నీలాపురం సర్పంచ్ అభ్యర్థిగా ముడుమాల లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు

దువ్వూరు,నవంబర్ 21 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ముడుమాల లక్ష్మీదేవి శనివారం చిన్న సింగన పల్లె క్లస్టర్ నామినేషన్ కేంద్రం చిన్న సింగన పల్లె సచివాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలందరూ తనకు ఓటు వేసి వేయించి విజయానికి కృషి చేయాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గ్రామంలోని ప్రజలు భారీగా పాల్గొ ని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ముడుమాల లక్ష్మీదేవి నామినేషన్ విజయవంతం చేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



పెద్దేవం కూటమి సర్పంచ్ అభ్యర్థిగా కోడి శంకరం ఎమ్మెల్యే ముప్పిడి



తాళ్లపూడి, నవంబర్ 21, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, టుమెన్ కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి పాల్గొన్నారు. కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోడి ఎస్ఎస్ఆర్కే వెంకటేశ్వరరావు (శంకరం) ను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పెద్దేవం అభివృద్ధికి కోడి శంకరం కృషి చేస్తాడని అన్నారు. కూటమి తరపున శంకరంకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పాఠశాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా తొలి సంతకం

డీపీఆర్సీ నూతన భవన నిర్మాణ ఫైల్‌కు ఆమోదం
తెలిపిన జెడ్పీ చైర్‌పర్సన్ పూషడపు రోహిణి



బాపట్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పూషడపు రోహిణి పాలనా కార్యక్రమాల్లో వేగం పెంచే దిశగా తొలి అడుగు వేశారు. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే బాపట్లలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో డీపీఆర్సీ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేసి ఆమోదం తెలిపారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై తనకు ఉన్న ప్రాధాన్యతను ఈ నిర్ణయం ద్వారా చాటిచెప్పారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ విధులు, పరిపాలనా అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమష్టి కృషితోనే అభివృద్ధి లక్ష్యాలను సాధించగలమని, జిల్లా ప్రగతికి అధికారులు, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సీహెచ్ విజయలక్ష్మి, కార్యాలయ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా. కన్యాకుమారి హామీ

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించండి. వార్డు సమస్యల పరిష్కారమే నా బాధ్యత, తన్నీరు కన్యాకుమారి



బాపట్ల నవంబర్ 21 (ప్రజాజ్యోతి) బాపట్ల మున్సిపాలిటీ 23వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి తన్నీరు కన్యాకుమారిని గెలిపించాలని కోరుతూ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొని ప్రజలను కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కన్యాకుమారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కన్యాకుమారి మాట్లాడుతూ వార్డు ప్రజలు తనపై నమ్మకంతో అవకాశం కల్పిస్తే ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మంచినీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వార్డు అభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు లక్ష్మి రాఘవ, పగడాల శ్యామల, బాపట్ల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్లు

హైదరాబాద్ : ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు భారీ ఆర్థిక మద్దతు ప్రకటించింది. ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పరిశోధనలను వేగవంతం చేసేందుకు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46.34కోట్లు) నిధులను అందించనున్నట్లు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ శనివారం తెలిపారు. ఈ సహకారంతో భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఐఐటీ చేస్తున్న పరిశోధనలకు మరింత ఊపు వస్తుందని ఆయన అన్నారు.ఐఐటీ ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థి అయిన సుందర్ పిచాయ్, తమ సంస్థ అందిస్తున్న ఈ సాయంపై స్పందించారు. ఏఐ ప్రయోజనాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను అమలు చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నిధులను మూడు ప్రధాన రంగాలపై కేటాయించనున్నారు.

కొణిదెల సర్పంచ్ బరిలో కొంకతి కిరణ్ కుమార్

టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు..
గ్రామ సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత



ప్రజా జ్యోతి నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొంకతి కిరణ్ కుమార్ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ మేరకు ఆయన తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల, మురుగునీటి కాలువల ఏర్పాటు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అంతేకాకుండా వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పొలాలకు వెళ్లే దారులను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.పదవిని బాధ్యతగా భావించి, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అభిప్రాయాలు, అవసరాలకు అనుగుణంగా పనిచేయడమే తన ఉద్దేశమని కొంకతి కిరణ్ కుమార్ తెలిపారు.

బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలి: ఏఎంవో వి. జగన్మోహన్

ఆకస్మికంగా తనిఖీ చేసిన అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్



గొల్లప్రోలు ప్రజా జ్యోతి విద్యార్థుల్లో తార్కిక ఆలోచనా శక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి. జగన్మోహన్ సూచించారు. శనివారం గొల్లప్రోలు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సోషల్, మ్యాథ్స్ మరియు ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏఎంవో వి. జగన్మోహన్ ఆకస్మికంగా సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణితం, సైన్స్ సబ్జెక్టుల బోధనలో ప్రయోగాత్మక అభ్యసనానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న గణిత, సైన్స్ కిట్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించే దిశగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించాలని వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారులు వెన్న శ్రీనివాసరావు, బి. వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన సాగిస్తూ, మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభీ, సీఆర్ఎంటీలు ఆకుల రామకృష్ణ, నాగేశ్వరరావు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కసాపురంలో విశ్వహిందూ పరిషత్ హితచింతక్ అభియాన్ ప్రారంభం

ధర్మరక్షణ, దేశరక్షణ, సమాజ హితం కోసం ప్రతి హిందూ కుటుంబం
భాగస్వామి కావాలి -- నాయకుల పిలుపు



గుంతకల్లు నవంబర్ 21 (ప్రజాజ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6 వరకు నిర్వహించనున్న హితచింతక్ అభియాన్ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని పురస్కరించుకుని కసాపురంలో శనివారం కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ అభియాన్‌లో భాగంగా విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ప్రతి హిందూ కుటుంబాన్ని నేరుగా సందర్శించి సభ్యత్వ నమోదు చేయనున్నారు. కేవలం రూ.20 నామమాత్రపు రుసు ముతో ప్రతి ఒక్కరూ విశ్వహిందూ పరిషత్ సభ్యత్వం పొందవచ్చని నాయకులు తెలిపారు. దేశ సుభిక్షత, దేవాలయాల పరిరక్షణ, మతమార్పిడుల నివారణ, సనాతన ధర్మ పరిరక్షణతో పాటు హిందూ సమాజాన్ని సంఘటితం చేయడమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నా రు. ముఖ్యంగా ప్రతి హిందూ మహిళ, ఆడబిడ్డ ధర్మ పరిరక్షణలో భాగస్వా ములు కావాలని, మహిళ ల్లో ధార్మిక చైతన్యం పెంపొం దించాలని పిలుపునిచ్చా రు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ధర్మంపై అవగాహన పెంపొందించ డంతో పాటు మత్తుపదార్థా లు, మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరం గా ఉండేలా చైతన్య కార్యక్ర మాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి యువకుడు దేశరక్షణ, ధర్మరక్షణ, సమాజహితం కోసం ముందుకు రావాలని, యువతను సంఘటితం చేస్తూ విశ్వహిందూ పరిషత్ తో పాటు భజరంగ్ దళ్ వంటి సంస్థల్లో చేరి సేవా కార్యక్రమాల్లో భాగస్వాము లు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి హిందూ కుటుంబం ఈ అభియాన్‌లో స్వచ్ఛందంగా భాగస్వాములై తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులను కూడా సభ్యులు గా చేర్పించాలని కోరారు. ధర్మరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత గా గుర్తించి, ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవా ప్రముఖ్ రామ్మూర్తి, బజరంగ్ దళ్ రాష్ట్ర కో-కన్వీనర్ కసాపురం రవి, జిల్లా మాతృశక్తి సంయోజక్ బిందు, జిల్లా సేవా ప్రముఖ్ మోహన్ నాయుడు, గుంతకల్లు ప్రఖండ మాతృ శక్తి సంయోజక్ మధుమతి, కసాపురం ఈశ్వరాచార్య తదితర విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,